పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 175 గురువారం 9-4-2026 పేజీలు 12 వెల 5/-

## బిల్లులు కడితేనే ఎత్తిపోతలకు విద్యుత్

**రూ.33 వేల కోట్లకు పైగా బకాయిలున్నాయి..**

**నీటి పారుదల శాఖకు ఇంధన శాఖ అల్టిమేటం**

**ఎత్తిపోతల పథకాలు ఐరావతంలా మారాయి: ఉప ముఖ్యమంత్రి భట్టి**

**ఆచితూచి పంపులు నడపండి: ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 8**

రూ.33వేల కోట్ల మేర బిల్లులు బకాయి పడ్డారు. ఇకపై బిల్లులు చెల్లిస్తేనే ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ సరఫరా చేస్తాం. లేదంటే ఇవ్వలేం.. అంటూ నీటి పారుదల శాఖకు ఇంధన శాఖ తేల్చిచెప్పింది. ఎత్తిపోతల పథకాల పంపులను ఏ సమయంలో ఆపరేట్ చేయాలి?, బకాయిల చెల్లింపుల అంశంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో బుధవారం కీలక సమావేశం జరిగింది. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆర్థిక, ఇంధన, నీటపారుదల శాఖ ఉన్నతాధికారులు, ట్రాన్స్‌కో , డిస్కమ్‌ల సీఎండీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల దాకే ఎత్తిపోతల పథకాల పంపులు నడిపించాలని, ఆ సమయంలో సౌర విద్యుత్ ఉత్పత్తి అధికంగా ఉంటుందని, తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందని సూచన చేశారు. దీనివల్ల విద్యుత్ సంస్థలపైనా భారం పడదన్నారు. విద్యుత్ సంస్థలు రూ.50 వేల కోట్లకు పైగా అప్పుల్లో ఉన్నాయని, ఇందులో రూ.33,653కోట్లు నీటిపారుదల శాఖ నుంచే రావాలన్నారు. బిల్లులు కట్టకుండా 24 గంటల పాటు విద్యుత్ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అధిక ధరకు లభించే కరెంట్‌తో కాకుండా తక్కువ ధరకు లభించే సౌరవిద్యుత్‌తో పంపింగ్ చేసుకోవాలని నవీన్ మిట్టల్ సూచించారు. ఇందుకు ఎత్తిపోతల పథకాల సలహాదారుడు పెంటారెడ్డి బదులిస్తూ.. ఎత్తిపోతల పథకాల్లో వినియోగించే మోటార్లు/పంపులను పగటిపూట నడిపించి రాత్రి పూట ఆపితే పంపులు దెబ్బతింటాయని తెలిపారు. కాళేశ్వరంలోని ప్యాకేజీ-6లో నంది మేడారం పంప్‌హౌస్‌లోని ఓ మోటార్, ప్యాకేజీ-8లో రామగుడులోని పంపులు గతంలో దెబ్బతింటే ఒక్కో పంపు మరమ్మతుకు రూ.25 కోట్లు ఖర్చయిందని చెప్పారు. ఇతర పంపులకు, ఎత్తిపోతల పథకాల పంపులకు తేడా ఉందని, 24 గంటల పాటు నిరాటంకంగా ఏడాదంతా పంపులు నడిచినా ఫర్వాలేదు కానీ ఉదయం నడిపి రాత్రి ఆపేస్తే పంపుల్లోని ఇంపెల్లర్‌లు దెబ్బతింటాయని చెప్పారు.

## భూ దందా మీది.. నిందలు మా పైనా?

**- 2014లో నాదర్‌గుల్ భూముల రిజిస్ట్రేషన్ - మ్యుటేషన్ కూడా బీఆర్ఎస్ హయాంలోనే.. - 3 సంస్థలకు గత ప్రభుత్వమే కట్టబెట్టింది**

**- ఓ నిర్మాణ సంస్థతో డీల్ కుదుర్చుకొని.. - ఆ తర్వాత పొంగులేటి కబ్జా అంటూ రాశారు - గుమస్తా పత్రిక వారికి రూ.కోట్లు ముట్టాయి**

**- వట్టినాగులపల్లి వివాదం.. ఆ హోం సంస్థకు, - షా కుటుంబంలోని వ్యక్తికి మధ్య పంచాయితీ - దానిని మా ప్రభుత్వానికి అంటగడుతున్నారు**

**- హరీశ్, కేటీఆర్ ఖబడ్దార్.. మీరు చేసినవన్నీ త్వరలో బయటకొస్తాయి: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 8**

నాదర్‌గుల్ భూములకు సంబంధించిన దందా పూర్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నా రు. ఆ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వారి హయాంలోనే జరిగాయన్నారు. దందాలన్నీ వారు చేసి.. నిందలు తమ ప్రభుత్వంపై మోపుతున్నారని మండిపడ్డారు. ఆ పార్టీకి చెందిన పత్రికలో తొలుత.. జాగీర్‌లోకి ఓ పెద్ద నిర్మాణ సంస్థ అడుగు పెట్టిందంటూ రాశారని, అనంతరం ఆ నిర్మాణ సంస్థతో వారికి డీల్ కుదరడంతో పొంగులేటి కబ్జా అంటూ రాశారని తెలిపారు. వారి బురదను తమ ప్రభుత్వంపై చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ నేతలు భూములను దోచుకున్నారని ఆరోపించారు. పొంగులేటి బుధవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "నాదర్‌గుల్ సర్వే నంబరు 613లో ఉన్న 373 ఎకరాలను యునైటెడ్ ల్యాండ్ మార్ట్స్, ఆల్ఫా ఎస్టేట్స్, ఒమేగా డెవలపర్స్ అనే మూడు సంస్థలకు 2014 సెప్టెంబరు 1న రిజిస్ట్రేషన్ చేశారు. ఆ డాక్యుమెంట్లను 2016 సెప్టెంబరు 24న మ్యుటేషన్ చేశారు. ఆ సమయంలో అధికారంలో ఉన్నది ఎవరు?" అంటూ ధ్వజమెత్తారు. కోర్టు కేసు ఉంటే కనీసం వారు కౌంటర్ వేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కౌంటర్ దాఖలు చేశామని చెప్పారు. పత్రికను అడ్డుపెట్టుకుని అవాస్తవాలు రాస్తున్నారని మండిపడ్డారు. బావ బావమరుదులు పెద్ద నిర్మాణ సంస్థ అధినేతను రహస్యంగా కలుసుకుని.. వారి వాటాపై స్పష్టత వచ్చాక తనపై నింద మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు భూమిపై కొన్నిసార్లు ప్రభుత్వ భూమి అని, మరికొన్నిసార్లు ప్రైవేటు భూమి అని 2004 నుంచి వివాదాలు నడుస్తున్నాయని పొంగులేటి తెలిపారు. కోర్టు కేసులు నడుస్తున్నాయని, పోలీసుల సహకారంతో భూమిని స్వాధీనం చేసుకున్న సందర్భాలూ గత ప్రభుత్వంలో జరిగాయన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వమే 3 సంస్థలకు రిజిస్ట్రేషన్ చేసిందన్నారు. ఈ ఫైళ్లపై సంతకాలు చేసింది మీరు కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. 2021 ఫిబ్రవరి 10న ఆ భూముల్లో రోడ్లు, రేకుల ప్రహరీలు లేవని, 2021 డిసెంబరు 5 నాటి గూగుల్ చిత్రం చూస్తే కొన్నిచోట్ల రోడ్లు, రేకుల ప్రహరీ కనిపిస్తాయని, 2022 జనవరి 17 నాటికి భూమిలో పూర్తిగా రేకులతో ప్రహరీ, రోడ్లు ఏర్పడ్డాయంటూ గూగుల్ చిత్రాలను మంత్రి ప్రదర్శించారు. తమ సర్కారు వచ్చాక నాలా కన్వర్షన్ కోరి తే చేయబోమని తిరస్కరించామన్నా రు. ఈ భూముల వివాదంపై 2022లో కొంత మంది సుప్రీంకోర్టులో కేసు వేస్తే.. నాటి పాలకులు కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కౌంటర్ దాఖలు చేశారన్నారు. నాదర్‌గుల్ భూముల విషయంలో కేసీఆర్‌కు ఆత్మీయుడైన బీఆర్ఎస్ పత్రికలోని ముఖ్యుడికి ఆత్మకు కోట్ల రూపాయలు ముట్టాయన్నారు. మొదటి రోజు ఓ పెద్ద నిర్మాణ సంస్థ ఎంట్రీ అని రాసిన ఆ పత్రిక.. మూడో రోజు పొంగులేటి కబ్జా అని రాయడంలో ఉ న్న ఆంతర్యమేంటి? బావాబామ్మర్దులు ఇద్దరికీ పెద్ద నిర్మాణ సంస్థ అధినేతకు మధ్య రహస్య డీల్ కుదరడం.. వాటా ఇస్తామని హామీ ఇవ్వడం కారణం కాదా? అని ప్రశ్నించారు.

## సమాజ అభివృద్ధికి చేయి కలపండి

**ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి.. సహకరిస్తాం**

**సీఎస్ఆర్ నిధుల అంశంలో పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం**



**హైదరాబాద్, ఏప్రిల్ 8**

సమాజాభివృద్ధి కోసం వెచ్చించే నిధులను ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా భావించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్ ) నిధుల అంశంపై వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. సీఎస్ఆర్ కింద కంపెనీలు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలని సీఎం రేవంత్ ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, జలవనరుల సంరక్షణకు ప్రాధాన్యమిస్తోందని తెలియజేశారు. కంపెనీలు వీటితోపాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకుని వాటికి సీఎస్ఆర్ నిధులను వినియోగించాలని కోరారు. ప్రభుత్వం, కంపెనీలు కలిపి చేసే వ్యయంతో రాష్ట్ర విద్యార్థులను ప్రపంచస్థాయి నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను అందుకునేలా తయారుచేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యపై పెట్టే ఖర్చును తాము భవిష్యత్ తరాలకు పెట్టుబడిగా భావిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్‌లోనే 44 శాతం మంది ఉన్నారని, వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

కంపెనీలు స్థానికంగా ఉన్న అన్నిరకాల మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటివరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక కార్యదర్శిని నియమించామని, కంపెనీల ప్రతినిధులు ఆ ప్రత్యేక కార్యదర్శితో సమన్వయం చేసుకోవాలన్నారు. కంపెనీలు తమకు ఆసక్తి ఉన్న విద్య, వైద్యం, జలవనరులు, నైపుణ్యశిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా ఏ విభాగానికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. కంపెనీలకు కావాల్సిన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కాగా, విద్యాభివృద్ధికి రహేజా గ్రూప్ రూ.50కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10కోట్ల చొప్పున కేటాయించేందుకు ముందుకువచ్చాయన్న సీఎం వారికి అభినందనలు తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ.. సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటివరకూ ఎవరూ ఇలా తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్న ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేశారు. పాఠశాల విద్య, ఆస్పత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు కంపెనీల ప్రతినిధులు ఆసక్తి చూపారు. ఈ సమావేశంలో రహేజా ఫౌండేషన్ తరఫున శ్రావణ్‌కుమార్, రాంకీ నుంచి దాక్షాయణి ఆళ్ల, యశోద ఆస్పత్రికి చెందిన డాక్టర్ గోరుకంటి సురేందర్‌రావు, గోరుకంటి ఫల్గుణ్‌రావు, మేఘా నుంచి సుధారెడ్డి, అపోలో తరఫున అపర్ణారెడ్డి, కామినేని భాస్కర్‌రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్‌రెడ్డి, నాదం ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లు.. హింసకు చోటులేదు!

**ఎన్నికల వేళ టీఎంసీకి ఎన్నికల సంఘం హెచ్చరిక**

**బీజేపీతో ఇదే భాష వాడే ధైర్యం ఉందా?: టీఎంసీ**



**కోల్‌కతా, ఏప్రిల్ 8:**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సంఘం(ఈసీ) తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. దొంగ ఓట్లు, బూత్ ఆక్రమణలు వంటి చర్యలను సహించబోమని పేర్కొంది. ఈసారి భయం, హింస, బెదిరింపులు, ప్రలోభాలకు తావులేకుండా ఎన్నికలు జరగాలని స్పష్టం చేసింది. అలాగే బూత్ క్యాప్చరింగ్, బూత్ జామింగ్‌తో పాటు ఓటర్ల సమీకరణకు, ప్రవేశానికి అంతరాయం కలిగించే సోర్స్ జామింగ్ వంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించింది. ఇది టీఎంసీకి చేస్తున్న సూటి హెచ్చరిక అని 'ఎక్స్' వేదికగా ఈసీ పేర్కొంది. ఈసీ వ్యాఖ్యలపై తృణమూల్ నేతలు తీవ్రంగా స్పందించారు. ఈసీ కేవలం ఒక పార్టీనే లక్ష్యంగా చేసుకుంటోందని టీఎంసీ ఎంపీ సాకేత్ గోఖలే విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను బీజేపీ దళారిగా ఆయన అభివర్ణించారు. బీజేపీ విషయంలోనూ ఇదే తరహా భాషను ఉపయోగించే ధైర్యం ఆయనకు ఉందా అని ప్రశ్నించారు. మరోవైపు, టీఎంసీ ప్రతినిధి బృందానికి, ఈసీకి మధ్య బుధవారం జరిగిన భేటీ రసాభాసగా మారింది. బీజేపీ అనుకూల, అవినీతి అ??ధికారులను ఎన్నికల విధుల్లో నియమిస్తూ నిష్పక్షపాత ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించినందుకు.. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తమను సమావేశం నుంచి వెళ్లిపొమ్మన్నారని టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ చెప్పారు. ఇదిలా ఉండగా, పశ్చిమ బెంగాల్‌లో చేపట్టిన 'సర్' ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితా నుంచి 91లక్షల మంది పేర్లను తొలగించడంపై కోర్టును ఆశ్రయిస్తామని సీఎం మమత అన్నారు. బీజేపీకి ఓటేయడం అంటే చేపలు, మాసం తినడాన్ని, బెంగాలీలో మాట్లాడటాన్ని వదులుకోవడమేనని ప్రజలను మమత హెచ్చరించారు. యూపీ, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో ప్రజలు మాంసం తినడానికి అనుమతి లేదన్నారు.

## గుజరాతీలపై చేసిన వ్యాఖ్యలపై ఖర్గే విచారం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:**

గుజరాత్ ప్రజల పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని, వారిని నిరక్షరాస్యులంటూ చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తున్నానని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అన్నారు. గుజరాత్ అన్నా.. ఆ రాష్ట్ర ప్రజలన్నా తాను ఎప్పుడూ గౌరవిస్తానని బుధవారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. "కేరళం ఎన్నికల ప్రచారంలో గుజరాతీల పట్ల నేను చేసిన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారు. అయినప్పటికీ.. ఆ వ్యాఖ్యల పట్ల విచారం వ్యక్తం చేస్తున్నా." అని తెలిపారు. ఆదివారం కేరళం ఎన్నికల ప్రచారంలో ఖర్గే మాట్లాడుతూ.. "గుజరాత్ ప్రజలు నిరక్షరాస్యులు. అందుకే ప్రధాని మోదీ వారిని మోసం చేస్తున్నారు. కానీ, కేరళం ప్రజలు విద్యావంతులు.. వీరిని ఎవరూ మోసం చేయలేరు." అని అన్నారు.

## కేరళ, అస్సాం అసెంబ్లీలకు నేడే పోలింగ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:**

కేరళ, అస్సాం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం పూర్తి కానుంది. ఈ రెండు రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కూడా గురువారమే జరగనుంది. కర్ణాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలను కూడా ఈ రోజే నిర్వహించనున్నారు. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. కేరళలో సీపీఎం నేతృత్వంలోని అధికార ఎల్డీఎఫ్, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటముల మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. కేరళలో ఈసారి ఎలాగైనా సత్తా చాటాలని, చెప్పుకోదగిన సంఖ్యలో సీట్లు సాధించాలని బీజేపీ పోరాడుతోంది. కేరళలో పదేళ్లుగా ఎల్డీఎఫ్ అధికారంలో ఉంది. దీంతో, సహజంగానే ఈ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉంది. కానీ, తమ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో ప్రజలు ఈసారి కూడా తమకే అధికారాన్ని కట్టబెడతారని సీఎం విజయన్ భావిస్తున్నారు. కానీ, ఇటీవల కొన్ని సర్వేలు యూడీఎఫ్ వైపు మొగ్గు ఉందని వెల్లడించాయి. కేరళలో మొత్తం 140అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 883మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 2.71కోట్ల మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ఉదయం 7గంటలకు ప్రారంభం అవుతుంది. సాయంత్రం 6గంటలకు ముగుస్తుంది. ఇక అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్‌పై ధీమాగా ఉంది. సర్వేలు కూడా అస్సాంలో ఎన్డీయేదే అధికారం అని స్పష్టం చేస్తున్నాయి. ఇక్కడ 126 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంది. మొత్తం 722మంది బరిలో ఉన్నారు. 2.50కోట్ల మంది ఓటు వేయనున్నారు. పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ స్థానాలకు 294మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 9.5లక్షల మంది ఓటర్లున్నారు. ఇక్కడ ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ నేతృత్వంలోని ఎన్డీయే, కాంగట?గ్ర-డీఎంకే కూటమి మధ్య పోటీ ఉంది. ఇదిలా ఉండగా, కర్ణాటకలో దావణగెరె సౌత్, బాగల్కోట్.. నాగాలాండ్‌లోని కోరిడాంగ్, త్రిపురలో ధర్మనగర్ స్థానాలకు గురువారం ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నాలుగు స్థానాల్లో ఎమ్మెల్యేల మరణం కారణంగా ఉప ఎన్నికలను నిర్వహిస్తున్నారు. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలతో పాటు ఈ నాలుగు స్థానాల ఓట్ల లెక్కింపు మే 4న ఉంటుంది. గోవాలోని పోండా నియోజకవర్గానికి కూడా ఉపఎన్నిక జరగాల్సి ఉండగా బాంబే హైకోర్టు ఎన్నికల నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. గోవాలో కొన్ని నెలల్లోనే(ఏడాది లోపు) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, ఒక్క స్థానానికి ఉప ఎన్నిక అక్కర్లేదని బాంబే హైకోర్టు భావించి, ఎన్నికల నోటిఫికేషన్‌ను రద్దు చేసింది.

# "లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో వైభవంగా విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారం

**- నాయకత్వానికి శ్రీకారం"- ముఖ్య అతిథిగా రెవరెండ్ బ్రదర్ జాన్ కెలరికల్ హాజరు**


**విద్యార్థుల్లో నాయకత్వ వికాసానికి ప్రోత్సాహం - బ్యాడ్జీలు, సాష్‌లతో కొత్త లీడర్స్‌కు సత్కారం**




**ఉప్పల్, ఏప్రిల్ 08 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ బ్రదర్ జాన్ కెలరికల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం బాలుర నాయకుడిగా సేహార్ష్, బాలికల నాయకురాలిగా భావనను ఎంపిక చేయగా, ఇతర విభాగాల నాయకులు, క్రీడా ప్రతినిధులు, ఎన్‌సీసీ నాయకులను కూడా నియమించారు.ముఖ్య అతిథి మరియు ప్రధానోపాధ్యాయులు ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జీలు, సాష్‌లు అలంకరించి అభినందించారు. నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు పాఠశాల క్రమశిక్షణను కాపాడుతూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తామని ప్రమాణం చేశారు.ముఖ్య అతిథి రెవరెండ్ బ్రదర్ జాన్ కెలరికల్ మాట్లాడుతూ పదవి అనేది అధికారం మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యా సమన్వయకర్త మైథిలి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్

**ప్రారంభించిన పోలీసు కమిషనర్ సునీల్ దత్**






**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సిటీ అర్మడ్ పోలీస్ హెడ్ క్వాటర్స్ ఆవరణలోని ఇటీవల ప్రారంభమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మితమైన షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ను బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ కుటుంబాల కోసం ఆధునిక సౌకర్యాలు, శిక్షణ, కోచింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మానసిక ఉల్లాసంతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అదేవిదంగా శారీరక దారుఢ్యం కోసం షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును పోలీసు సిబ్బందికి అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం ఇటువంటి సౌకర్యాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంలో అహర్నిశలు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు (ఏఆర్) కుమార స్వామి, విజయబాబు, ఏఆర్ ఏసిపి లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఎస్బి ఏసిపి మహేష్, సిసిఎస్ ఏసీపీ సర్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సాంబశి వరావు సురేష్, నాగుల్ మీరా, ఇన్స్పెక్టర్లు రాజిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం 39వ డివిజన్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

**ముఖ్యఅతిథిగా మేయర్ పూనుకోల్లు నీరజ**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై అర్హులైన మహిళలకు ఇంద్రమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో పాటు ఇంద్రమ్మ చీరల పంపిణీ కూడా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతి అర్హురాలికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మదూరి ప్రసాద్, మదూరి సైదారావు, ఎస్‌కే ఇమామ్, జానిమియా,చిలుకోటి శ్రీనివాస్, పాలకుర్తి వెంకన్న, ఘని , చంద్రిక, సరిత, రచ్చా రామారావు, కళ్యాణి, వాణి, భార్గవి,బలుసు లక్ష్మి, గౌరీ, లక్ష్మి,సిద్దు, శిరీషతో పాటు ఆర్పీలు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల "ఎ"నూతన వసతిగృహ ప్రారంభోత్సవం

**మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 8**

చిన్నంబావి : వనపర్తి లోని పీర్లగుట్టలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో డాక్టర్ మల్లు రవి,ఎం.పి నిధుల ద్వారా సుమారు కోటి రూపాయలతో నిర్మించిన షెడ్యూల్డ్ కులాల నూతన బాలికల కళాశాల వసతిగృహం-ఎ ను బుధవారం ఉదయం ప్రాతంభోత్సవం జరిగింది.ఈకార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఎం.పి మల్లు రవి,స్థానిక ఎంఎల్ఎ మేఘా రెడ్డి,మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభోత్సవం,పూజా కార్యాక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా వారు హాస్టల్ బాలికలతో మాట్లాడారు.హాస్టల్ అంతా కలియతిరిగారు. హాస్టల్ నిర్మాణం తొందరగా పూర్తి చేసినందుకు హర్షం వెలిబుచ్చారు.ఆధునిక అన్ని సౌకర్యాలతో నిర్మించిన ఈ హాస్టల్ బిల్డింగ్ కళాశాల బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అందరు ముక్త కంఠంతో తమ అభిప్రాయం వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు శివసేన రెడ్డి,కుల సంఘాల నాయకులు,ఇతర నాయకులు,ఎస్సీ జిల్లా అభివృద్ధి అధికారి రాంజీ రావు,సహాయ ఎస్సీ అభివృద్ధి అధికారిణి శ్వేత,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ రవీందర్ రెడ్డి,సత్యనారాయణ యాదవ్,గోపాల్ నాయక్, జయపాల్ రెడ్డి,జిసి రాజు, లక్ష్మినారాయణ ఆంజనేయులు ,కిరణ్ కుమార్,నరేష్ జ్యోతి, సుజాత,విద్య,హంసా దేవి,అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# చేరుమాధరంగ్రామంలో ధాన్యం

**కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**నేలకొండపల్లి ఏప్రిల్ 8 మీటర్ టుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నేలకొండపల్లి ఏఎంసి చైర్మన్ సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటా 2389 రూపాయలు బి గ్రేడ్ రకానికి క్వింటాకు 2369 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు. ధాన్యాన్ని దళారులకు తక్కువ రేటుకు అమ్మి మోసపోవద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చెరువు మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ అమరగాని ఎల్లయ్య.నేలకొండపల్లి మండల తాసిల్దార్ రాంప్రసాద్. నెలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య. నేలకొండపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి రాధా. ఏపిఎం కట్ట సురేంద్రబాబు. వివో ఏ సునీత. సీసీ వెంకటేష్. మల్లయ్య. నాగేంద్ర నాగేశ్వరరావు. నెలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్య పల్లి రవి. గ్రామ సమైక్య అధ్యక్షురాలు పాత కోటి రాధిక. రైతులు పాల్గొన్నారు.





# నేడు అమ్రాబాద్ మండలంలో తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పర్యటన

**మీడియా టుడే అచ్చంపేట (ఏప్రిల్ 8):**



నేడు గురువారం తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంకే గార్డెన్ అమ్రాబాద్ లో ఉదయం 10:00లకు తెలంగాణలో భూభారతి చట్టం అమలు, రైతు సమస్యల పరిష్కారంపై అధ్యయనం కోసం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తున్నారు.అందులో భాగంగా గురువారం అమ్రాబాద్ మండల కేంద్రంలో నిర్వహించే భూ సమస్యల సదస్సుకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ,వ్యవసాయ కమిషన్ సభ్యులు, రెవెన్యూ అధికారులు పాల్గొంటారని,అచ్చంపేటనియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులు ప్రజలుఈ యొక్క భూభారతి భూమి వ్యవసాయ సమస్యల పరిష్కారం కొరకై నిర్వహించే సదస్సు కు హాజరై సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాల్సిందిగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మనవి చేశారు.

# వేము అజరయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న దాసరి శ్రీను



ఖమ్మం జిల్లా కల్లూరు మండలం లింగాల గ్రామ వాస్తవ్యులు వేము అజరయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు వారు దశదిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీను పాల్గొని మేము అజరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను మాట్లాడుతూ వేము అజరయ్య ఒక నిబద్ధత కలిగిన మహా నేత అందరిని కలుపుకునే మనస్తత్వం కలిగిన మంచి వ్యక్తిత్వం కలిగిన మహా నాయకుడు వారి మరణం గ్రామానికి మండలానికి తీరని లోటు ఈ సందర్భంగా దాసరి శ్రీను వారి కుమారుడు వేము కృష్ణ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మీడియా ప్రచార కన్వీనర్ పాగ యోనా, బొళ్ళు సైదులు తదితరులు పాల్గొని అజరయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

# ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పీ నాగేంద్ర చారి



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 08 :** సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ నాగేంద్రచారి ప్రారంభించారు వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని డిఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫార్మసీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ అర్బన్, రూరల్ ప్రాజెక్టు పరిధిలోగల**

# అంగన్వాడీ టీచర్స్ లకు 194 సెల్ ఫోన్స్, చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 8 (మీడియా టుడే):**

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతులమీదుగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలకు లబ్ధిదారులైన గర్భిణీలు బాలింతలు 6నెలల నుండి 3సంవత్సరాల చిన్నారులు, 3 సంవత్సరాల వయసు నుండి ఆరు సంవత్సరాల వయసుగల పిల్లలకు సంబంధించిన ప్రతి డాటాను చీయూ, పోషణ ట్రాకర్ యాప్ లలో పొందపరచుట కొరకు సెల్ ఫోన్లు టీచర్లకు అందచేసారు. తదుపరి ప్రాజెక్ట్ పరిధిలో గల 211 అంగన్వాడీ కేంద్రంలోని అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడిపిఓ రేఖల మమత, సూపర్వైజర్స్, మిర్యాలగూడ మండలం పరిధిలోగల అంగన్వాడీ టీచర్స్, అర్బన్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత మాతృత్వం గురించి గర్భిణీ బాలింతలకు.అవగాహన కల్పించిన డాక్టర్ ఎండి సన

**నేలకొండపల్లి ఏప్రిల్ 8 మీడియో టుడే**



నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువుమాదారం(ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్.ఆర్. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్. ఎం డి సన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగముగా సురక్షిత మాతృత్వం గురించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు బుధవారంఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్. సన మాట్లాడుతూ గర్భిణి అని తెలిసిన వెంటనే సురక్షిత మాతృత్వం కోసం ప్రతి గర్భిణీ స్త్రీ వీలైనంత త్వరగానమోదు చేసుకోవాలి.తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరిగే గర్భిణి స్త్రీల పరీక్షకు కనీసం4సార్లు డాక్టర్ చే చెకప్ చేయించుకోవాలని. స్త్రీ ప్రత్యేక నిపుణులచే కనీసం రెండుసార్లు పరీక్ష చేయించుకోవాలని సన చెప్పారు. క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు క్యాల్షియం మాత్రలు ప్రతిరోజు మింగాలని , మంచి పౌష్టిక ఆహారం తీసుకోని , విశ్రాంతి తీసుకోవాలని సాధారణ కాన్పు కోసం ఆశా కార్యకర్తలు తెలియజేసే చిన్న చిన్న వ్యాయామం కూడా చేయాలని ఆమె చెప్పారు, అంగన్వాడి ద్వారా ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలి సురక్షిత కాన్పు కోసం ప్రతి గవర్నమెంట్ ఆసుపత్రిలో సాధారణ ప్రసవం అయ్యే విధంగా సూపర్వైజర్స్ సిస్టర్స్ ఆశా కార్యకర్తల సలహాలు సూచనలు పాటించాలని ఆమె చెప్పారు.ప్రసవ అనంతరం తల్లి కనీసం ఆరు వారాలు విశ్రాంతి తీసుకోవాలని చిన్నచిన్న సమస్యలు ఉంటే వెంటనే డాక్టర్ ని సంప్రదించాలని బిడ్డ పుట్టిన వెంటనే జీరో డోస్ నుండి క్రమం తప్పకుండా అన్ని వాక్సినేషన్ వేయించడం వల్ల తల్లి బిడ్డ సురక్షితంగా ఉండి ఆరోగ్యంగా ఉంటారని ఆమె చెప్పారు.తల్లులందరూ తప్పనిసరిగా సలహాలు సూచనలు పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ చంద్రశేఖర రావు. ఏఎన్ఎం.పి భవాని. ఆశ కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## పైనంపల్లి గ్రామంలోప్రధానమంత్రి ఉజ్వల యోజన ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చెయ్యాలి

**ఉత్తమసామజిక సేవాజాతీయ అవార్డుగ్రహీత బొడ్డు బాబురావు**

**నేలకొండపల్లి ఏప్రిల్ 8 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో పేద ప్రజల సౌకర్యార్థం ప్రదానమంత్రి ఉచితంగావంట గ్యాస్ అందించే ఉజ్వల యోజన ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని ఉత్తమ సామాజిక సేవ జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు కోరారు. బుధవారం ఆయన నేలకొండపల్లిలో మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. వెంటనే గ్యాస్ ఏజెన్సీ వారు స్పందించి కౌంటర్ ను ఏర్పాటుచేసిఎలాంటి రుసుం తీసుకోకుండా ప్రభుత్వం అందించే గ్యాస్ ను అందించాలని బాబురావుకోరారు.

## పాలవరం అంగన్వాడీలో ఆరోగ్య లక్ష్మి కమిటీ తొలి సమావేశం

**అనంతగిరి ఏప్రిల్ 08 మీడియా టుడే-:**



అనంతగిరి మండలం పాలవరం గ్రామంలోని అంగనవాడి కేంద్రంలో బుధవారం ఆరోగ్య లక్ష్మి కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల పోషణపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ మాట్లాడుతూ , అంగనవాడి కేంద్రంలో అందిస్తున్న పోషకాహార నాణ్యత, సమయానికి పంపిణీ, శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.అధికారులు గర్భిణీలు,బాలింతలు నిరంతరం అంగనవాడి సేవలను వినియోగించుకోవాలని సూచిస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు పోషణపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అంగనవాడి టీచర్ సైదమ్మ, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్న ప్రసన్నం

**జగిత్యాల జిల్లా. జగిత్యాల రూరల్ ఏప్రిల్ 08 మీడియా టుడే రిపోర్టర్ ( సట్టా రాజశేఖర్ )**




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని లక్ష్మీపురం గ్రామం రెండవ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్న ప్రసన్నం కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికా హారం అందించడం జరుగుతుంది అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని చిన్నారులకు అంగన్వాడి కేంద్రం అమ్మబడి లాంటిదని అర్హులైన చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ టీచర్ స్వాతి అంగన్వాడి టీచర్లు ఎం తిరుమల ఆయా రజిత ఆశ లక్ష్మి ,తల్లులు, బాలికలు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో

# రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఫస్ట్

### శరవేగంగా పనులు.. ఇప్పటివరకు 40 శాతం పూర్తి

### లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ. 161 కోట్లకుపైగా సాయం జమ

### వేడుకగా గృహ ప్రవేశాలు





**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

మీడియా టుడే , ఏప్రిల్ 08 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు 40 శాతం పూర్తి చేసి.. రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆత్మగౌరవ ప్రతీక సాకారం దిశగా ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. లబ్దిదారులకు ప్రజా ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తోంది. ఇండ్లు పూర్తి చేసుకుంటున్న వారి బ్యాంకు ఖాతాల్లో ఇప్పటిదాకా రూ. 161 కోట్లకుపైగా ఆర్థిక సహాయం జమ చేసి.. రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది. పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాల వేడుకలు సాగుతున్నాయి. సొంత ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం. ఆ కల సాకారానికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసింది. ఇండ్ల నిర్మాణానికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడుతల్లో అందజేస్తుంది. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుంది. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుంది. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి.

**ప్రజా ప్రభుత్వం సహకారం.**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రజా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. నిర్మాణానికి అవసరమైన ఇసుక అందుబాటులో పెట్టి ఉచితంగా అందిస్తుంది. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి/ మున్సిపాలిటీల పరిధిలో వార్డ్ ఆఫీసర్స్ తమ తహసీల్దార్ దృష్టికి ముందస్తుగా తీసుకెళ్లాలి. ఇసుక ఉచితం.. రవాణా ఛార్జీలు నిర్మాణదారులు చెల్లించాల్సి ఉంటుంది. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా ద్వారా లక్ష రూపాయల రుణం అందించే ఏర్పాట్లు చేసింది.

**నూతన సాంకేతిక పరిజ్ఞానంతో మోడల్ హౌస్‌లు**

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని 11 మండలాల్లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మోడల్ హౌస్ లను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. ప్రతి మోడల్ హౌస్ లో హాల్, బెడ్ రూమ్ దానికి అటాచ్డ్ బాత్రూం, అలాగే కిచెన్ సదుపాయాలతో ఇంటిని పూర్తి చేశారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ లు ఎండాకాలంలో చల్లగాను.. చలికాలంలో వెచ్చగా ఉండేలా సాంకేతికతను ఉపయోగించారు. స్లాబు నిర్మాణంలో ఫిల్లర్ రూఫింగ్ విధానాన్ని వినియోగించారు. ఇందులో సాధారణ ఇళ్లతో పోలిస్తే స్లాబ్ నిర్మాణంలో 40 శాతం ఖర్చు ఆదా అవుతుంది. నాణ్యతలో కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పూర్తి చేశారు. దీర్ఘకాలం పాటు నిలిచి ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయం లోనే ఇంటి నిర్మాణాన్ని చేశారు.

**40 శాతం ఇండ్లు పూర్తి ..**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు 3,570 స్లాబ్ లెవెల్ లో ఉండగా, 1,419 (దాదాపు 40 శాతం) పూర్తి కాగా, ఇంకా 2,151 ఇండ్లు తుది దశలో ఉన్నాయి. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు ఇప్పటి దాకా జిల్లాలో మొత్తం రూ. 161 కోట్ల 22 లక్షల ఆర్థిక సహాయం లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ అయ్యాయి. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని ఎవరి ప్రమేయం లేకుండా జమ చేసింది.

**శరవేగంగా పూర్తి చేసేలా**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసేందుకు హౌసింగ్ అధికారులు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ శరవేగంగా పూర్తి చేసేలా పకడ్బందీగా సలహాలు, సూచనలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు సహాయం అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు, హౌసింగ్ ఇతర శాఖల అధికారులతో ఇంటి నిర్మాణ సామగ్రి, భవన నిర్మాణ కార్మికులు, వడ్రంగి, విద్యుత్ సేవలు అందించే వారితో సమావేశాలు ఏర్పాటు చేయించి, వారి ఫోన్ నెంబర్లు, వివరాలను లబ్దిదారులకు అందుబాటులో పెడుతున్నారు. లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకునేలా ప్రోత్సాహం అందిస్తున్నారు.

**నెరవేరిన 20 ఏండ్ల కల..**

**- కోడూరి రజిత, ఉప్పుగడ్డ, వేములవాడ పట్టణం**

నాకు సొంత ఇల్లు లేదు. 20 సంవత్సరాలుగా వేములవాడ పట్టణంలో నివాసం ఉంటున్న. సొంత ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డ. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. నా ఇల్లు పూర్తి అయింది. ఎంతో సంతోషంగా ఉంది. నా కల సాకారానికి సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గారికి కృతజ్ఞతలు.

**సద్వినియోగం చేసుకోవాలి**

**- వెంకట మాధవరావు, పీడీ హౌసింగ్**

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అర్హులైన వారు తమ సమీపంలోని హౌసింగ్ అధికారులను సంప్రదించాలి. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంలోనే ఇల్లు పూర్తి చేసుకునేలా జిల్లాలో మా శాఖ ఆధ్వర్యంలో మోడల్ హౌస్ లు నిర్మించాము. నేరుగా సందర్శించి వివరాలు తెలుసుకోవచ్చు.

# గణితశాస్త్రంలో పప్పుల అశోక్‌కు పీహెచ్‌డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 8 :**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి పప్పుల అశోక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ నమూనాలను ఉపయోగించి క్రిప్టోకరెన్సీ ధర అంచనా: ఒక సమగ్ర తులనాత్మక కాల శ్రేణి విశ్లేషణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, బిట్ కాయిన్ (బీటీసీ), ఎథేరియం (ఈటీహెచ్), బైనాన్స్ కాయిన్ (బీఎన్ బీ) వంటి అత్యంత అస్థిరమైన డిజిటల్ ఆస్తులను అంచనా వేయడానికి అధునాతన పద్ధతులను అన్వేషించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం సాంప్రదాయ గణాంక నమూనాలు, మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ లు, డీప్ లెర్నింగ్ ఆర్కిటెక్చర్లను మూల్యాంకనం చేస్తుందని, అంచనా ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి హైబ్రిడ్ మోటల్స్ ను పరిచయం చేస్తుందని వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాల ప్రకారం, హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ మోడల్స్- ముఖ్యంగా దీఋూఋవీ-+=ఖ ఫ్రేమ్ వర్కు-ప్రధాన పనితీరు కొలమానాలన్నింటిలో సాంప్రదాయ, స్టాండ్ అలోన్ మోడల్స్ ను గణనీయంగా అధిగమించి, క్రిప్టోకరెన్సీ ధర అంచనాలో మెరుగైన ఖచ్చితత్వం, పటిష్టతను అందిస్తున్నాయని స్పష్టమవుతోందన్నారు. ఈ పరిశోధన, ఆర్థిక అంచనాలలో హైబ్రిడ్ ఏఐ నమూనాల పెరుగుతున్న సామర్థ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, పెట్టుబడి దారులకు, విశ్లేషకులకు, విస్తృత ఫిన్ టెక్ పర్యావరణ వ్యవస్థకు విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. డాక్టర్ అశోక్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో డిహెచ్‌పిఎస్ వాల్పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల జిల్లా ఏప్రిల్ 7 మీడియా టుడేన్యూస్ రిపోర్టర్( సట్టా రాజశేఖర్ )**




జగిత్యాల జిల్లా కేంద్రం లోనీ అంబేద్కర్ భవనం వద్ద డి హెచ్ పి ఎస్.వాల్ పోస్టర్ ఆవిష్కరణ అనంతరం. జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ పరిపాలన లో దళితులకు దేశావ్యాప్తంగా రక్షణ కరువైయింది రాజ్యాగ హక్కులు కాలరాయబడు తున్నాయి నిరంతరం దళితుల హక్కుల రక్షణ కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నది దళిత మహిళలపై హత్యలు హత్యాచారాలు జరుగుతున్నాయి వారి రక్షణ కోసం అందరు ఐక్యంగా పోరాడాలి దళితులను రక్షించుటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యాయి అని అన్నారు పాలకులు రాజ్యాగ చట్టాలు దళితులకు వెతిరేకంగా అమలు చేస్తున్నారని అన్నారు దీని వల్ల పేదలకు తీవ్ర నష్టం జరుగుతుందని విమర్శించారు సామాజిక న్యాయం సాధన వంటి ప్రైవేట్ రంగం లో రిజర్వేషన్ అమలు వంటి అంశాలు చేర్పించేందుకు 17.18. తేదీలో వరంగల్ నగరంలో రాష్ట్ర రెండవ మహా సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు సమాజం లో ఇంకా అంటరాని తనం కొనసాగుతున్నదని దళితుల సామాజిక ఆర్థిక రాజకీయ హక్కుల సాధనకు ఈ మహా సభలు దోహదా పడుతయని అని అన్నారు ఏప్రిల్ 17న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుంచి దళితులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కారిక్రమంలో జిల్లా అధ్యక్షులు మునుగురి అనుమంతు. జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు ప్రవీణ్. జిల్లా కార్యవర్గ సభ్యులు అచ్చ ప్రవీణ్.బొమ్మేన పురుషోత్తం. తదితరులు పాల్గొన్నారు

# నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. నగరంలో సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పాల్పడి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులకు 14 వేల రూపాయలు, రాంగ్/ అపోజిట్ డ్రవింగ్ చేస్తున్న వాహనాలకు 17 వందల రూపాయలు వరకు జరిమానా విధించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిదంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్ ఛానళ్లు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కు పాదం

## -కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 08 :**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా , ఇసుక నిల్వలు మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని పోలీస్ అధికారులు తెలిపారు. మార్చి నెలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 120 కేసులు నమోదు చేసి,139 వాహనాలను స్వాధీనం చేసుకుని,161 మంది నిందితులపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా, రోడ్డు భద్రత, పర్యావరణ సమతుల్యత, ప్రజా శాంతి భద్రతలపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.

**డివిజన్ వారీగా చర్యలు:**

టౌన్ డివిజన్ పరిధిలో 15 కేసులు,12 వాహనాల స్వాధీనం,15 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.రూరల్ డివిజన్ పరిధిలో అత్యధికంగా73 కేసులు,79 వాహనాల స్వాధీనం,98 మంది నిందితులపై కేసులు నమోదయ్యాయి.హుజురాబాద్ డివిజన్ పరిధిలో 32 కేసులు,48 వాహనాల స్వాధీనం,48 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.

**పోలీస్ స్టేషన్‌ల వారీగా ముఖ్య గణాంకాలు:**

మార్చి నెలలోకరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 28 ఎఫ్ఐఆర్‌లు,36 వాహనాల స్వాధీనం,40 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు,24 వాహనాల స్వాధీనం,24 మంది నిందితులు నమోదు అయ్యారు.ఎల్ఎండీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు నమోదయ్యాయి.మానకొండూర్ పోలీస్ స్టేషన్



పరిధిలో 10 కేసులు,10 వాహనాలు,15 మంది నిందితులు గుర్తించబడ్డారు.

కరీంనగర్-×× టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 కేసులు,6 వాహనాలు,9 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు.ఈ ఏడాది మార్చి వరకు సమగ్ర గణాంకాలు:2026 సంవత్సరంలో మార్చి నెల వరకు కమిషనరేట్ పరిధిలో మొత్తం 245 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, 357 వాహనాలను స్వాధీనం చేసుకుని, 422 మంది నిందితులపై కేసులు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు.డివిజన్ వారీగా:టౌన్ డివిజన్: 24 కేసులు,27 వాహనాలు, 32 నిందితులురూరల్ డివిజన్: 139 కేసులు, 203 వాహనాలు, 241 నిందితులు, హుజురాబాద్ డివిజన్: 82 కేసులు, 127 వాహనాలు, 149 నిందితులు, పోలీసుల హెచ్చరికఅక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, విక్రయాల్లో పాల్గొనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

**సీపీ సందేశం:**

అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుంది. ఇలాంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. సంబంధిత పోలీస్ స్టేషన్‌ల పరిధిలో తనిఖీలు, నిఘా మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# బాల్య వివాహాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

## - టిజి ఎస్‌సిపిసి ఆర్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి.





**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (టీజీస్పీపీసీర్ ) చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాను సందర్శించారు.ఈ సందర్భంగా రఘునాధపాలెం మండలంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఆంగన్‌వాడీ టీచర్లు మరియు ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా సంక్షేమాధికారి వేల్పుల విజేత అధ్యక్షుతననిర్వహించారు.సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య హక్కు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ స్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు (వీసీపీక్స్ ) మరింత చురుకుగా పనిచేసి, బాలల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలోనే రఘునాధపాలెం మండలాన్ని బాల్య వివాహ రహిత మండలంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.దీనికి స్పందించిన సర్పంచులు కూడా తమ సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, గ్రామ స్థాయిలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ జిల్లా లోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను పటిష్టం గా బాలల రక్షణ కోసం పనిచేసేలా, బాలల హక్కులను తెలియచేసేలా ప్రణాళికా బద్ధం గా ముందుకు తీసుకెళ్తామని తెలియచేసారు..జిల్లా ఆరోగ్య శాఖ అధికారి రామారావు మాట్లాడుతూ పోలియో రహిత జిల్లా గా ఖమ్మం జిల్లా ఉందని, ఆరోగ్యమైన బాలలను తయారు చేయడం లో మా వైద్య ఆరోగ్య శాఖ పని చేస్తుందని తెలియ చేశారు బాలల హక్కుల కమిటీ మెంబెర్ శ్రీమతి చందన మాట్లాడుతూ బాల్య వివాహలను అరికట్టాలని దాని కొరకు ప్రతి సర్పంచ్ దగ్గర బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది. బడికి వెళ్ళని పిల్లలు ఎంతమంది, స్కూల్ మానివేసిన పిల్లలు ఎంతమంది అనే లెక్క తప్పకుండా ఉండాలని దాని ఆధారం గా బాలల పరిరక్షణ ప్రణాళికలు తయారుచేయాలనీ తెలియచేసారు.మరొక సభ్యురాలు సరిత మాట్లాడుతూ తల్లిదండ్రులు, టీచర్స్ ఎంత ముఖ్య భూమిక పోషిస్తారో, గ్రామ పెద్దలు గా సర్పంచులు కూడా పిల్లల పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.జిల్లాలోని వీసీపీసీ లు సమర్థవంతంగాపనిచేస్తున్నందుకు చైర్‌పర్సన్ సంతృప్తి వ్యక్తం చేసి, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.

# అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతం అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమం



**జగిత్యాల జిల్లా ఏప్రిల్ 8 మీడియా టుడేన్యూస్ రిపోర్టర్( సట్టా రాజశేఖర్**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన శ్రీమంతం, అన్నప్రసాన, అక్షరాభ్యాసం, కార్యక్రమంలో సర్పంచ్ కాశ అంజలి గంగాధర్,పాల్గొని ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, శిశువులకు ఆశీర్వచనాలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.గ్రామ బాలల సంక్షేమం పట్ల తమ కట్టుబాటును తెలియజేస్తూ, అంగన్వాడి సిబ్బంది చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమలో గ్రామపంచాయతీ కార్యదర్శి విక్రమ్,ఉపసర్పంచ్ మస్కం ఆంజనేయులు,ఎం ఎల్ హెచ్ పి మౌనిక,ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడి టీచర్స్ లాల్ బీ, హరిత,ఆశలు మంగ,ఉమా, అంగన్వాడి ఆయా రాజమ్మ, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో గద్దర్ అవార్డు విజేత 'వనజీవి రామయ్య' చిత్ర బృందానికి ఘన సన్మానం

**-సిధ్ధార్ధ విక్రం సింగ్ ఐఎఫ్ ఎస్**

**జిల్లా అటవీశాఖ అధికారి ఖమ్మం**

**మరియు వాసవిక్ ఫౌండేషన్ , ఖమ్మం.**




**మీడియా టుడే ఖమ్మంజిల్లా ప్రతినిధి :** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన 'వనజీవి రామయ్య' లఘు చిత్రం తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'గద్దర్ అవార్డు' (ఉత్తమ ప్రధమ లఘు చిత్రం) గెలుచుకున్న సందర్భంగా, నేడు (గురువారం) ఖమ్మం నగరంలో చిత్ర బృందానికి ఘన సన్మానం నిర్వహించనున్నారు. ఖమ్మం జిల్లా అటవీ శాఖ మరియు వాస్విక్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి.కార్యక్రమ వివరాలు:ఏప్రిల్ 9, 2026 (గురువారం)సమయం: ఉదయం 10:00 గంటలకు,వేదిక: శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం, ఖమ్మం.ముఖ్య ఆకర్షణలు:నంది అవార్డు గ్రహీత వేముగంటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం పర్యావరణ పరిరక్షణపై సమాజానికి ఒక బలమైన సందేశాన్ని అందించింది. ఈ చిత్రంలో ప్రముఖ నటులు బ్రహ్మాజీ, కథానాయిక నాగరాణితో పాటు నాగ మహేష్, జి. సురేష్ బాబు, స్వాతి, త్రివేణి, కొల్లాటి చంద్రశేఖర్, చిర్ర నాగరాజు ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి మరియు ఎల్. చంద్రశేఖర్ నిర్మించారు.ఈ చిత్రానికి బల్లేపల్లి మోహన్ సంగీతం మరియు గానం అందించగా, తోట వి. రమణ (డి ఓ పి ) ఛాయాగ్రహణ బాధ్యతలు నిర్వహించారు. అలాగే గార్ల రాంబాబు రచన సహకారం అందించగా, ఘనయాది గేయ రచన చేశారు. నేడు జరిగే వేడుకలో భాగంగా చిత్ర ప్రదర్శనతో పాటు, నటీనటులను మరియు సాంకేతిక బృందాన్ని జిల్లా యంత్రాంగం తరపున ఘనంగా సన్మానించనున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రముఖులు, ప్రకృతి ప్రేమికులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా అటవీ అధికారి శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, కోరుతున్నారు.మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి:ఈ కార్యక్రమానికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరూ హాజరై, పర్యావరణ పరిరక్షణ దిశగా సాగిన ఈ చిత్ర విజయగాథను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రేమపూర్వకంగా కోరుతున్నాము.

# రైతులుధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

## సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 8)**

రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సర్పంచి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో పీఏసీఎస్ సర్వారం ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె తహసిల్దార్ స్రవంతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని న్యాయమైన మద్దతు ధరలు పొందాలని సూచించారు. గ్రేట్ ఏ ధాన్యానికి క్వింటాల్‌కు 2389 రూపాయలు , సాధారణ ధాన్యానికి 2369, రూపాయల ధరలు నిర్ణయించబడినట్లు తెలిపారు. మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కేంద్రానికి ధాన్యం తీసుకురావడం ద్వారా రైతులు లాభపడతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, పీఏసీ చైర్మన్ డి. నారాయణస్వామి సీఈఓ గోపి, ఆర్ఐ ప్రవీణ్ ,ఏఈఓ త్రివేణి, వైస్ సర్పంచ్ సంజీవ్, వుల్లెందుల సతీష్ ఎడవల్లి వెంకటేశ్వర్లు రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల్లోనే ఒక్కడిగా మీ ముందుకు

# సురేష్ నాయక్ ప్రజలతోనే నేను

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోనీ 30 వ వార్డ్ ప్రజలకు మరింత దగ్గరవుతూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలతోనే నేను అంటూ అనే కార్యక్రమం ద్వారా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డులో గడప గడపకు వెళ్లాలని సురేష్ నాయక్ నిర్ణయించుకున్నారు .మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 30 వ వార్డులో ప్రతి ఇంటిని సందర్శిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.ప్రజల సమస్యలు తెలుసుకో వాలంటే వారి దగ్గరికి వెళ్లాల్సిందే. అందుకే ప్రతి గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుని, త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తాం. వార్డ్ అభివృద్ధి కోసం ప్రజల అభిప్రాయాలు చాలా ముఖ్యం అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా వార్డ్ లోని మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు, ఇతర సమస్యలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి, సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోనున్నారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి ముందుకు వస్తున్న ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందాలని ఆకాంక్షిస్తున్నాను.

# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అత్యాధునిక వసతులతో పోనేకల్లు లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం**

**చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన**

**-పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**
పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమునా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి పథకాలలో భాగంగా

# “సేఫ్ మదర్ డే “ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 08 :**
ప్రజాపాలన ప్రగతి పథకాలలో భాగంగా “సేఫ్ మదర్ డే” కార్యక్రమం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి జీజీహెచ్ లో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ ప్రతి కుటుంబం మరియు సమాజం యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ. గర్భిణీలు గర్భధారణ సమయంలో నిర్దిష్టంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య పోషకాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. ప్రభుత్వము గర్భిణీ స్త్రీల మరియు శిశువుల ఆరోగ్య రక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మజ




మాట్లాడుతూ. గర్భిణీలకు సురక్షిత మాతృత్వం, ప్రసూతి ముందు మరియు తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ వీరారెడ్డి,డి డబ్ల్యు ఓ. సరస్వతి,పిఓఎం హెచ్ న్ డాక్టర్ సన, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తల్లులు మరియు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల అక్రమ తొలగింపుపై బీజేపీ ఆగ్రహం



**మీడియా టుడే అచ్చంపేట (ఏప్రిల్ 8):**
అచ్చంపేట నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదల రేషన్ కార్డులను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, నిబంధనలకు విరుద్ధంగా తొలగించడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ అచ్చంపేట శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో విచారణ జరపకుండా, కేవలం రాజకీయ కారణాలతో లేదా సాంకేతిక సాకులు చూపి ఏళ్ల తరబడి రేషన్ పొందుతున్న నిరుపేదల కార్డులను రద్దు చేయడం దారుణమన్నారు.ఈ సందర్భంగా వారి డిమాండ్లను వ్యక్తపరిచారు.అక్రమంగా తొలగించిన కార్డుల పునరుద్ధరణ: వెంటనే విచారణ చేపట్టి, తొలగించిన అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను తిరిగి పునరుద్ధరించాలని.ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కొత్త దరఖాస్తుదారులకు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని.కార్డుల తొలగింపు ప్రక్రియలో పారదర్శకత పాటించాలి మరియు అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ**




**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 8 )**
గరిడేపల్లి మండల పరిధిలోని కీతావారిగూడెం గ్రామానికి చెందిన బాదే ధనమ్మ, అమర గాని సైదులు, గుండు వెంకటేశ్వర్లు, గుండుమట్టమ్మ గూడెపు అశోక్ లకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్ ) ద్వారా ఆపదలో ఉన్న పేదలకు వైద్య ఖర్చులు, ప్రకృతి వైపరీత్యాల బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు, జేఎస్ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ మంత్రి గారి నివాస స్థలమందు ఇవ్వడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ సైదులు, ముత్తినేని సోమయ్య, జుట్టుకొండ అంజయ్య పాల్గొన్నారు.

# కోహెడ మండల కేంద్రం అంగన్వాడి 2 కేంద్రం లో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం

**-ముఖ్య అతిథిగా సర్పంచ్ బందెల సుజాత**



**చిగురుమామిడి మండల రిపోర్టర్: మీడియా టుడే, ఏప్రిల్ 08 :**
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంగన్వాడి 2 కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ గా సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ బందెల సుజాత మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు బాలింతలు ఎలాంటి పోషక ఆహార లోపాలు లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్నటువంటి ఆరోగ్యలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని సమయానికి వచ్చి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని గర్భణీలు బాలింతలు వినియోగించుకోవాలని కోరారు. తర్వాత పిల్లలకు అన్న ప్రసన్న నిర్వహించడం జరిగింది. తర్వాత అంగన్వాడి కేంద్రం నుండి ప్రైమరీ స్కూల్ కి వెళ్తున్నటువంటి ముగ్గురు విద్యార్థినులకు ప్రోగ్రాస్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత, అంగన్వాడి కేంద్రం 2 టీచర్ జి. విజయ, ఆయా బందెల లక్ష్మి, ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యుడు సామాజిక కార్యకర్త డా.వేల్పుల శంకర్, టీచర్ దర్శనాల నారాయణ, సిఏ హేమలత, ఆశా వర్కర్ కొంకటి అశ్విని, విద్యార్థిని విద్యార్థులు గర్భిణీ స్త్రీలు బాలింత లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాలుష్యం మాకు.. రోగాలు మాకూ. అభివృద్ధి మీకా

**సి ఎస్ ఆర్ నిధుల తరలింపు పైన పటాన్ చెరు**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం**

**స్థానిక పరిశ్రమల జూ= నిధులు స్థానిక అభివృద్ధి పనులకు కేటాయించాలని ల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతి**

**నిధులు కేటాయించని పక్షంలో ప్రజా ఉద్యమం**




**సంగారెడ్డి / పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 8 :**
ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమల సిఎస్ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనుల కోసం కేటాయించాలని పటాన్ చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పచ్చటి పొలాలు, మూడు పంటలు పండే భూములు, స్వచ్ఛమైన గాలి, అందమైన తమ పల్లెల పరిధిలో అభివృద్ధి కోసం నూతన పరిశ్రమలు ఏర్పాటు అయితే తమ గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఉపాధి లభిస్తుందన్న కొండంత ఆశలతో పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలు 70వ దశకంలో పరిశ్రమల ఏర్పాటునకు స్వాగతం పలికారు అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్, పాశమైలారం, పటాన్ చెరు, జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం, కాజీపల్లి, కిష్టాయపల్లి, బొల్లారం, గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి, గుమ్మడిదల, అమీన్ పూర్ మండల పరిధిలోని సుల్తాన్ పూర్, గండి గూడెం, దయరా గ్రామాల పరిధిలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ప్రధానంగా బల్క్ డ్రగ్స్ పరిశ్రమలతో పాటు కెమికల్స్, మెడిసిన్స్, పెస్టిసైడ్స్ కంపెనీలు ఏర్పాటయ్యాయని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ కాలుష్య పరిస్థితులపై సుప్రీంకోర్టు సైతం జస్టిస్ మిగతా కమిషన్ ఏర్పాటు చేసి, ప్రత్యేక నివేదిక తెప్పించుకుంది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రంగరాజన్ సైతం స్వయంగా నియోజకవర్గంలో పర్యటించి కాలుష్య పరిస్థితులను తెలుసుకున్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2016లో చెన్నైలోని జాతీయ హరిత ట్రిబ్యునల్ కాలుష్య నివారణ అంశంపై కీలక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కాలుష్యం మూలంగా వ్యాధులకు గురవుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తో పాటు, ఇస్నాపూర్ పెద్ద చెరువు, గండిగూడెం, ఆసాని కుంట, కిష్టారెడ్డిపేట చెరువుల పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంట్ సైతం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని బల్క్ డ్రగ్స్ పరిశ్రమలు ప్రతి సంవత్సరం తమ లాభాల్లో 0.5 శాతం డబ్బులు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని ప్రత్యేక అకౌంట్లో జమ చేసి.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణకు ఆదేశాలు సైతం జారీ చేసిందన్నారు. 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమలు అందిస్తున్న సి.ఎస్.ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు చేయకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని వివరించారు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న అంశంతో ఏర్పాటైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో.. స్థానిక నిధులు, స్థానికంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజు కాలుష్య జలాలు, విష వాయువులతో జీవనం కొనసాగిస్తున్న పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు పరిశ్రమలు అందిస్తున్న సి ఎస్ ఆర్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నాము. గత రెండున్నర సంవత్సరాలుగా సి ఎస్ ఆర్ నిధులు లేకపోవడం మూలంగా అభివృద్ధి కుంటూ పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి పటాన్ చెరు నియోజకవర్గం నుండి చెల్లిస్తున్న సి ఎస్ ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు పెట్టాలని.. లేని పక్షంలో ప్రజల నిరసనను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

Photo 2 : కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

## భద్రాచలంలో ఏప్రిల్ 10న ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం

**- కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ**

**- హాజరుకానున్న రాష్ట్ర మంత్రి సీతక్క**




**భద్రాచలం,ఏప్రిల్ 08(మీడియా టుడే):**
భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవన్ లో ఏప్రిల్ 10 (శుక్రవారం) ఆదివాసీ సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం, కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఒక ప్రకటనలో తెలిపింది.ఈ వేడుకకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వెల్లడించారు. వీరితో పాటు పలువురు శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా ఉన్నతాధికారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ఆదివాసి పెద్దలు తదితరులు పాల్గొంటున్నందున ఆదివాసి గిరిజన సంఘాల ప్రతినిధులు,ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నారు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 8 :**
స్వామి వారి దయ, ఆశీస్సులతో ఎమ్మెల్సీగా గెలిచి, ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, అమ్మ వార్లను అంజిరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో , ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేశారు. స్వామివారి దయతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.

## సురక్షితమైన మాతృత్వ ప్రయోజన కార్యక్రమం




**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 8)**
గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ నందు సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ సమక్షంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వి నరేష్ గారు అవగాహన కల్పిస్తూ గర్భిణీ స్త్రీల నమోదు, ప్రమాద సంకేతాలు గల గర్భిణీ స్త్రీల గుర్తింపు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు,మందుల అవశ్యకత, పౌష్టికాహారం ,ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ కాన్పు వల్ల ప్రయోజనం, ఆపరేషన్ వల్ల జరిగే నష్టం గురించి వివరించడం జరిగింది. పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం, నవజాత శిశువు సంరక్షణ,ఆరు నెలలు పాటు తల్లి పాలు త్రాగించడం, తదుపరి అదనపు ఆహారం అందించాలని,రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు త్రాగించాలని అవగాహన కల్పించడం జరిగింది. కుటుంబ నియంత్రణ తాత్కాలిక, శాశ్వత పద్ధతుల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ ఎన్ అంజయ్య గౌడ్, వెంకటరమణ,యూ డి సి కలీం సెక్రటరీ నాగేశ్వరరావు బిల్ కలెక్టర్ వెంకన్న ఏఎన్ఎంలు కవిత అంజలి ఆశా కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను పక్కన పెట్టి అందరూ శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడండి

### -శాతవాహన రెగ్యులర్ టీచర్స్




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 08 :**
గత కొన్ని రోజులుగా శాతవాహన విశ్వవిద్యాలయం గురించి మరియు ఉపకులపతి గురించి వివిధ మాధ్యమాలలో వస్తున్న అసత్య ఆరోపణలు, అలాగే వివిధ విషయాల పట్ల అసత్యాలను ఖండిస్తున్నామని శాతవాహన విశ్వవిద్యాలయం రెగ్యులర్ టీచర్స్ పేరిట ఒక ప్రకటన లో పేర్కొంది . ప్రస్తుతం విశ్వవిద్యాలయ పరిధిలో అన్ని కార్యక్రమాలు సజావుగా, పారదర్శకంగా కొనసాగుతున్నాయని తెలియజేయడం జరుగుతోంది. విశ్వవిద్యాలయంలో విద్యా వాతావరణం ప్రశాంతంగా ఉందని స్పష్టం చేస్తున్నాము.ఇటీవలి కాలంలో కొంతమంది బయట సంస్థలు మరియు వ్యక్తులు కొన్ని అంశాలను ప్రస్తావిస్తూ అనవసరమైన అపోహలను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని గమనిస్తున్నాము. ముఖ్యంగా కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా లేదా రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా విశ్వవిద్యాలయ శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించే విధంగా తప్పుడు ప్రచారాలు నిర్వహించడం బాధాకరం. అయితే, ఈ చర్యలకు విశ్వవిద్యాలయం అంతర్గత పరిస్థితులతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తున్నాము.క్యాంపస్ లోపల ఎలాంటి అంతర్గత సమస్యలు లేవు. అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది అందరూ పరస్పర సహకారంతో విద్యా కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మకుండా, వాస్తవాలను గుర్తించాలని మనవి.విశ్వవిద్యాలయం అభివృద్ధి దిశగా, న్యాయవాద డిగ్రీ మరియు ఎం.ఫార్మసీ వంటి నూతన కోర్సులు, ఇంజనీరింగ్ వంటి కొత్త కాలేజీలు అలాగే స్నాతకోత్సవం వంటి కార్యక్రమాలు జరిగాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, అకడమిక్ ప్రగతి, పరిశోధన కార్యకలాపాలు అన్నీ సమర్థవంతంగా అమలు అవుతున్నాయి.ప్రస్తుతం తరగతులు సక్రమంగా నిర్వహించబడుతున్నాయి. పరీక్షల నిర్వహణ, అకడమిక్ షెడ్యూల్ అన్నీ సమయానికి జరుగుతున్నాయి. విద్యార్థుల విద్యాభ్యాసంలో ఎలాంటి అంతరాయం లేదు.విశ్వవిద్యాలయం అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉన్నాము. అన్ని వర్గాల వారు విశ్వవిద్యాలయం ప్రతిష్టను కాపాడే విధంగా సహకరించాలని కోరుతున్నామని అన్నారు.

## జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, ఏప్రిల్ 08 :**
వేములవాడ బార్ అసోసియేషన్ న్యాయవాది మాజీ అధ్యక్షులు పిట్టల భూమేష్ పట్ల రౌడీ షీటర్ అనుచిత వ్యాఖ్యలతో బెదిరింపులకు పాల్పడిన ఘటనను ఖండిస్తూ బుధవారం కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ నిరసన తెలిపారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లాకోర్టు ఆవరణలో తమ నిరసన తెలిపారు. న్యాయవాదుల పట్ల ఇలాంటి ఘటనలను ఖండిస్తూ భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, సంబంధిత వ్యక్తులపై పోలీసులు చర్యలు చేపట్టాలని అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ ఈ సందర్భంగా డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమం లో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బండ శివకుమార్, కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీకాంత్, అనురాధ, బి శాంతికుమార్, బెజ్జంకి శ్రీనివాస్ , న్యాయవాదులు ఎల్ రాజేశం, పూరెల్లి రాములు, కల్లేపల్లి లక్ష్మయ్య, తుమికి పవన్, పి వేణుగోపాల్,




బి రాంబాబు, బాకం సంపత్, యం వేణు గోపాల్, బి వేణు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వమే సమాజ అభివృద్ధికి పునాది

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - మాతా-శిశు ఆరోగ్యం మెరుగుదలపై దృష్టి పెట్టాలి**

**=మాతృ మరణాలు, శిశు మరణాలును సున్నాకి చేరేలా కృషి చేయాలి.**

**-సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

**మీడియా టుడే ఖమ్మం జిల్లా ప్రతినిధి :**
ఆరోగ్యకరమైన తల్లి తోనే ఆరోగ్యవంతమైన కుటుంబం, బలమైన సమాజానికి పునాది అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో మూడో రోజు సందర్భంగా జిల్లా స్థాయి సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూతల్లి ఆరోగ్యం అనేది ఒక కుటుంబానికే కాకుండా మొత్తం సమాజ ఆరోగ్య స్థితిని ప్రతిబింబించే కీలక సూచిక అని అన్నారు. తల్లి ఆరోగ్యం మెరుగుపడితేనే శిశువుల ఆరోగ్యం, కుటుంబ స్థిరత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.మాతా-శిశు మరణాల తగ్గింపులో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి మంచి ఫలితాలు సాధించినప్పటికీ, ఇంకా మరింత మెరుగుదల అవసరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లాలో మాతా-శిశు ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని అన్నారు. హైరిస్క్ గర్భిణీలను తొందరగా గుర్తించడం, సమయానికి సరైన వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ప్రతి గర్భిణీని తొలి దశలోనే నమోదు చేయడం, క్రమం తప్పకుండా గర్భధారణ పరీక్షలు నిర్వహించడం, హిమోగ్లోబిన్, రక్తపోటు పరీక్షలు, అవసరమైన పోషకాహార సూచనలు ఇవ్వడం, ఐరన్ మరియు ఫోలిక్ ఆమ్ల మాత్రలు సమయానికి అందించడం తప్పనిసరి అని సూచించారు.రక్తహీనత, రక్తపోటు, గర్భకాల మధుమేహం వంటి సమస్యలను సబ్ సెంటర్, పీహెచ్సీ, సీహెచ్సీ స్థాయిలలో సమర్థంగా గుర్తించి చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో తల్లి-శిశు సేవలను విస్తరించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.గర్భధారణ ప్రారంభ దశ




నుంచి ప్రసవానంతర కాలం వరకు నిరంతర వైద్య సేవలు అందించడం అత్యంత కీలకమని తెలిపారు.తల్లిపాలు ఇవ్వడం, శిశు పోషణ, కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై చైతన్యం కలిగి ఉండాలని, ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు .ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని విశ్వసించి వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవం పొందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు, శిశు మరణాలను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, అడిషనల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. బి. చందు నాయక్, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వేణు మాధవ రావు, ప్రోగ్రాం అధికారిణి డా. బిందు శ్రీ, గైనకాలజిస్ట్ డా. యామిని, సైకియాట్రిస్ట్ ఎం.డి. డా. సోహైల్, డా. చేతన్, పిల్లల వైద్యుడు, డా. షమా ఫిర్దౌస్, ఎం.డి. మెడిసిన్, డెమో సుబ్రమణ్యం, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, ఖాదర్ బీ, దుర్గ, ఎన్.హెచ్.ఎం. డి.పి.ఎం. తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో అన్నప్రసాద కార్యక్రమం

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 08**
కల్వకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ జూలూరి రమేష్ బాబుకుమారుడు లయన్ జూలూరి రాకేష్ బాబు జన్మదిన సందర్భంగా కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం వద్ద 400 మంది ప్రయాణికులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి మరియు వాసవి క్లబ్ ఆఫ్ కల్వకుర్తి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షులు చిగుర్లపల్లి శ్రీధర్,(సాక్షి రిపోర్టర్) లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి మాజీ ట్రెజరర్ శ్రీనివాసులు, దారమోని గణేష్, మేకల శ్రీనివాసులు ,జగదీష్, గుబ్బ కిషన్ కుమార్ తదితరులు




పాల్గొన్నారు.

## ప్రేమ-పెళ్లి పేరుతో యువతిని వేధిస్తున్న యువకుడు అరెస్ట్,రిమాండ్‌కు తరలింపు

**అమ్మాయిలను వెంటపడి వేధిస్తే ఉపేక్షించేది లేదు**

**అమ్మాయిలు వేధింపులకు గురైతే నిర్భయంగా పిర్యాదు చేయండి**

**సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 08**

ప్రేమ పెళ్లి పేరుతో యువతిని వేధిస్తున్న యువకున్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఒక యువతిని రుద్రంగి కి చెందిన సింగారపు గణేష్ అనే వ్యక్తి పరిచయం చేసుకుని ఆమెతో మాట్లాడుతు ప్రేమిస్తున్నని తనని పెళ్లి చేసుకోవాలని వేధిస్తున్నాడని ఆ యువతి సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని గణేష్ ని ఈ రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించాడం జరిగిందని తెలిపారు. అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ప్రేమ--పెళ్లి పేరుతో వెంటపడడం, ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతామని బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. వేధింపులకు గురైన యువతులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు

## బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**సర్పంచ్ సరిత ఠాగూర్ రామాంజనేయ**

**కాలనీ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్**

**కొత్తగూడెం : ఏప్రిల్ 8 ( మీడియా టుడే )**




చంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని రామాంజనేయ కాలనీ ఆటో స్టాండ్ సమీపంలో చలి వేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సరిత ఠాగూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చలి వేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపం చాయతీ కార్యదర్శి రమేష్, సిపిఐ నాయకులు నాని, ఉపసర్పంచ్ కోడూరి నాగేష్, సిపిఐ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ బాబ్జి, వార్డ్ సభ్యులు, ఆర్.ఎం.పి డాక్టర్ బయ్యా, ఆటో డ్రైవర్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ ముదిరాజ్ కు నీలం మధు ముదిరాజ్ అభినందనలు

**గజ్వేల్ ఏప్రిల్ 8(మీడియా టుడే)**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 14వ వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం మధు ముదిరాజ్ బుధవారం రోజు అభినందించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు.

## సిపిఐఎం నాయకుడు మజీద్‌కు మాతృవియోగం

**నివాళులర్పించినపార్టీ ఖమ్మం జిల్లానాయకుడు గుడవర్తి**



**నేలకొండపల్లి ఏప్రిల్ 8 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువుమాదారం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) మండల నాయకుడు ఎస్.కె మజీద్ కు బుధవారం మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి ఎస్.కె ఖాసింబి(82) గత కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె మరణవార్త తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాసింబి పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో గ్రామంలో ఎర్రజెండా అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. నేడు ఆమె మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, ఎరదేశి నరసింహారావు, మందడపు మురళీకృష్ణ, ఎస్కే మహిమూద్, పి కోటేశ్వరి, గ్రామ సర్పంచ్ అమరగాని ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 8**

చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్ రెడ్డి, ఎంపీడీఓ రామస్వామి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నలభై నిమిషాల పాటు పాఠశాలలోని అన్ని రికార్డులను పరిశీలిస్తూ, ఉపాధ్యాయులను అడిగి పలువివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినిలకు అందిస్తున్న బోధనా విధానంపై ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. అలాగే విద్యార్థినిలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్నాక్స్ తయారీ విధానం, వాటి పోషక విలువలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.స్నాక్స్ మరియు భోజన సరఫరాకు సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేసి, వాటిని క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులపై కూడా ఆరా తీసిన ఆయన, విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థినుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం కూడా సమానంగా అవసరమని రఘునాథ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**మహిళల అభివృద్ధికి పథకాలు అమలు - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 08**

మహిళల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమం, జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలోని 552 మంది అంగన్వాడీ కేంద్రాల బాధ్యులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రసవానంతర తల్లులకు కూడా ఆరు నెలలపాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ వివిధ శాఖలకు అప్పగించారని దీనిలో భాగంగా ఇప్పటివరకు అమలవుతున్న ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేయడం, అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ఒక నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలోని అన్ని గ్రామాలు రెండు మున్సిపాలిటీ ల పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పగడ్బందీగా అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఎవరైనా అటువంటి చర్యలు పాల్పడితే కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హెచ్చరించారు. గర్భిణులు బాలింతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వెల్లడించారు ఇందులో భాగంగా త్వరలో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అన్ని హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి ఇంటితో అనుబంధం ఉంటుందని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు వివోఏ భవనాలు జిల్లాలో నిర్మిస్తున్నామని తెలిపారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పదివేల కోట్ల రూపాయల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గుర్తు చేశారు. 60 ఏళ్ల వయసు దాటిన మహిళలందరికీ మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పిస్తుందని వివరించారు. అలాగే మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, నూతన కుటుంబ సభ్యుల వివరాలు రేషన్ కార్డులో నమోదు చేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి ఏడాది 14,650 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇల్లు పేద సొంతింటి కల నిజం చేయడమే కాకుండా వివిధ వృత్తుల వారికి ఎందరికో ఉపాధిని కల్పిస్తుందని పేర్కొన్నారు. త్వరలో నూతన పెన్షన్ లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని చెప్పారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని వివరించారు. గర్భిణుల వివరాలు ఆసుపత్రుల్లో నమోదు కావాలని వారికి ఆరోగ్య పరీక్షలు తప్పని సరిగా చేయించాలని సూచించారు. అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు సమన్వయంతో మహిళలకు సేవలు అందించాలని, పోషకాహారం పక్కాగా పంపిణీ చేయాలని సూచించారు. పోషకాహారం పై మహిళలకు, గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పిస్తూనే అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మందులను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. పిల్లలకు బాలింతలు తల్లిపాలు ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్లో అంగన్వాడి కేంద్రాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.

లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రిలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలలతో సమానంగా బాలికల జననాలు నమోదు అయ్యేలా సహకరించాలని పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతమైన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు

.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపా రెడ్డి,వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల సంక్షేమంపై సమీక్ష

**- బాధ్యతాయుతంగా పని చేయాలి: డీజీఎం రమేష్ - గైర్హాజరు, చార్జిషీట్లు, క్లెయిమ్‌ల పరిష్కారంపై ఆదేశాలు.**



**మణుగూరు, ఏప్రిల్ 8(మీడియా టుడే):**

మణుగూరు ఏరియాలో సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం, పరిపాలన అంశాలపై డీజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ సమీక్ష నిర్వహించారు. బుధవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వివిధ విభాగాల అధికారులు, సంక్షేమ సిబ్బందితో కలిసి ఉద్యోగుల సమస్యలు, పరిపాలన విధానాల అమలును సమగ్రంగా పరిశీలించారు.గత సంవత్సరాల్లో గైర్హాజరు ఉద్యోగులపై చార్జిషీట్, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైన చోట కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కారుణ్య నియామకాలు, పెండింగ్ క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రతి నెల గైర్హాజరు ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్, పింఛన్, గ్రాచ్యుటీ, ఇతర క్లెయిమ్‌లను ఆలస్యం లేకుండా క్లియర్ చేయాలని, ఉద్యోగుల డేటా డిజిటలైజేషన్, కార్పొరేట్ సాలరీ అకౌంట్ల నిర్వహణపై దృష్టి పెట్టాలని చెప్పారు. కోర్టు కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.సంక్షేమ విభాగం కీలకమైనదని పేర్కొంటూ, అధికారులు మరింత నిబద్ధతతో, పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. కొత్తగా నియమితులైన ఉద్యోగులకు సంబంధిత ప్రయోజనాలు వేగంగా కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి క్యాంటీన్లకు వంట గ్యాస్ సరఫరా చేయాలి



**మణుగూరు, ఏప్రిల్ 8 (మీడియా టుడే):**
మణుగూరు ఏరియా సింగరేణి క్యాంటీన్లకు వంట గ్యాస్‌ను క్రమం తప్పకుండా సరఫరా చేయాలని సామాజిక సేవకుడు కర్నే బాబురావు కోరారు. ఈ మేరకు బుధవారం ఏరియా ఇన్‌చార్జ్ జీఎం ఎం. శ్రీ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. క్యాంటీన్లలో నామమాత్రపు ధరలకు కార్మికులకు టీ, టిఫిన్, భోజనం అందిస్తున్నారని, మెజార్టీ కార్మికులు ఈ సదుపాయంపై ఆధారపడుతున్నారని తెలిపారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా లోపంతో భోజన, అల్పాహార సేవలు అంతరాయం కలుగుతున్నాయని పేర్కొన్నారు. యాజమాన్యం చొరవ తీసుకుని క్యాంటీన్లకు గ్యాస్ సరఫరా పునరుద్ధరించాలని, కార్మికుల సంక్షేమం దృష్ట్యా ఈ సదుపాయాన్ని కొనసాగించాలని వినతిపత్రంలో కోరారు.

## బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన మాజీ విప్ ఆరేపల్లి మోహన్

**కుమ్మరివేణి నర్సయ్య మంచికి మారుపేరు - ఆరేపల్లి మోహన్**



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 08**
వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన కుమ్మరివేణి నర్సయ్య (ముదిరాజ్) ఇటీవల అనారోగ్యంతో మరణించటం బాధాకరమైన విషయం అని వారినీ స్మరిస్తూ ప్రగడ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా మాజీ మానకొండూర్ నియోజకవర్గ శాసన సభ్యులు విప్ ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ... నేను మానకొండూర్ నియోజకవర్గ శాసన సభ్యులుగా ఉన్నప్పుడు వెంకట్రావు పల్లెకు వచ్చినప్పుడు ఆప్యాయతగా పలకరిస్తూ ఉండేవాడు అన్నారు. పార్టీలో సీనియర్ నాయకుడు అందరితో కలిసిమెలసి గ్రామంలో తమదైన ముద్ర వేసుకున్నాడు. వారి కుటుంబానికి ఎల్లవేళల తోడుగా ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందజేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్ల నవీన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మామిండ్ల కనుకరాజు, ఉప సర్పంచ్ అనగోని అవినాష్ నాయకులు మంద రాములు, దొడ్డికడి చంద్ర మౌళి, దుద్దేడ బాలగౌడ్, బత్తిని లక్ష్మణ్, మంద రాజు, ఉమ్మంతల సంపత్ రెడ్డి, ఎంద్ర దేవయ్య, మంద అనిల్ మరియు బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## జిల్లాలో పీ ఎన్ జీ ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 08**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలో పీ ఎన్ జీ (పైప్డ్ నాచురల్ గ్యాస్) కనెక్షన్ల ఏర్పాటు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఓసీఎల్ అధికారి రాహుల్ సింగ్, పౌర సరఫరాల శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమావేశమయ్యారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో పీ ఎన్ జీ (పైప్డ్ నాచురల్ గ్యాస్) ద్వారా సరఫరా అవుతుందని అధికారులు తెలిపారు. తర్వాత కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో పీఎన్ జీ ద్వారా సరఫరా చేయనున్నామని అధికారులు వివరించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారి ఎల్ బుచ్చిబాబు, ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, మిషన్ భగీరథ, విద్యుత్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొడుగు నర్సయ్య కుటుంబన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 08**
ఇల్లంతకుంట మండల కేంద్రనికి చెందిన మాజీ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు , కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొడుగు లక్ష్మి నర్సయ్య గత వారం రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ ఽ మానకొండూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి వెంట కుటుంబ సభ్యులు మాజీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గొడుగు తిరుపతి, గొడుగు హరీకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంతగిరి బాలపోచయ్య, ఎం ఆర్ పి ఎస్ నాయకులు గుండేటి రాజు, మైనార్టీ మండల అధ్యక్షులు జమాల్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, యెల్లోజీ, కొట్టేపల్లి ఆనంద్, నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించనున్న భూమి వివాద బాధితులు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 8**
చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారు గ్రామంలో భూ వివాదం మరోసారి ఉధృతరూపం దాల్చింది. గ్రామానికి చెందిన ఎత్తం బిచ్చన్న కుటుంబానికి సంబంధించిన 103 సర్వే నంబర్ భూమి వ్యవహారం మళ్లీ వివాదానికి కేంద్రబిందువైంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ఈ భూమి కేసు 1996లో ప్రారంభమై 2002లో కోర్టు తీర్పు వెలువడింది. అనంతరం 2003లో అప్పీల్, 2004లో మళ్లీ విచారణ జరగగా, చివరికి కోర్టు ద్వారా తప్పేట మన్యం భూమిపై హక్కులు తమకే వచ్చినట్లు తెలిపారు. అప్పటి నుంచి సుమారు 25 సంవత్సరాలుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు. అయితే ఐదేళ్ల క్రితం ఎత్తం బిచ్చన్న అకాల మరణం తర్వాత పరిస్థితులు మారాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆయన బ్రతికున్నంత వరకు ఎవరూ ఈ భూమిపై వివాదం సృష్టించలేదని, ప్రస్తుతం కొంతమంది రాజకీయ ప్రభావంతో రెవెన్యూ అధికారులను ప్రభావితం చేసి కొత్తగా వివాదం సృష్టిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎత్తం మహేష్ మాట్లాడుతూ, తమ కుటుంబం 24 సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూమిలో ఇప్పుడు రాళ్లు పాతి ఇబ్బందులు కలిగిస్తున్నారని, సర్వే ఆర్ఐలు మామూళ్ల కోసం వ్యవహరిస్తూ మాదిగల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమి కోర్టు తీర్పు ప్రకారం మాదిగలకే చెందిన తప్పేట మన్యం భూమిగా గుర్తింపు పొందిందని, మాలలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. కోర్టు తీర్పు తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం రెవెన్యూ సర్వే ఆర్ఐలు బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదువివాదం తీవ్రరూపం దాల్చడంతో బాధిత కుటుంబం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది. భూమిపై అక్రమంగా జోక్యం చేసుకుం టున్న వారిపై, అలాగే బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న అధి కారులపై చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరుతున్నారు. ఉన్నతా ధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

**అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలి**



**కొత్తగూడెం : ఏప్రిల్ 8 (మీడియా టుడే)**
పోస్ట్ ఆఫీస్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలకు భారీ స్థాయిలో ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి ఏప్రిల్ 14న జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు చదలవాడ సూరి గట్టి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలని స్పష్టం చేశారు. సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం సాధించడంలో అంబేద్కర్ చూపిన మార్గం ఇప్పటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. దళిత యువత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుక కాదని అది సమాన హక్కుల కోసం పోరాటానికి ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్పాంజలి, ప్రజా ప్రసంగాలు, సామాజిక చైతన్య ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కొత్తగూడెంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఈసారి సామాజిక చైతన్యానికి నూతన దిశను చూపనున్నాయని స్థానికులు భావిస్తున్నారు.

# దళితవాడ రోడ్ల అభివృద్ధిలో వివక్ష

**- సీసీ రోడ్లపై రాజకీయ ఆరోపణలు - అభివృద్ధికి రాజకీయాలను అడ్డంపెట్టడం సరికాదు**

**- సిపిఐ నాయకురాలు కంచర్ల స్వర్ణలత.**







**అశ్వాపురం, ఏప్రిల్ 8(మీడియా టుడే):**
అమెర్ద గ్రామపంచాయతీలో దళితవాడ రోడ్ల అభివృద్ధిలో వివక్ష చూపుతున్నారని సీపీఐ నాయ కురాలు, వార్డు సభ్యురాలు కంచర్ల స్వర్ణలత ఆరోపించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, అంబేద్కర్ నగర్‌లో 30 ఏళ్లుగా ఉన్న మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రామంలోని ప్రధాన దళితవాడ వీధులను పక్కన పెట్టి, ఇటీవల ఆక్రమణల్లో ఏర్పడిన వీధులకు సీసీ రోడ్ల ప్రతిపాదనలు పంపడం ద్వారా అభివృద్ధికి రాజకీయ రంగు పులుముతున్నారని అన్నారు. స్థానిక నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమాన అభివృద్ధికి కట్టుబడి ఉన్నప్పటికీ, స్థానిక స్థాయిలో కొందరి చర్యల వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దళితవాడలో అన్ని రోడ్లను తక్షణం అభివృద్ధి చేయాలని, జరుగుతున్న అన్యాయంపై అధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

### నేడు సదాశివపల్లిలో ఊటూర్ ముద్దుబిడ్డ మాజి మంత్రి

# ముద్దసాని దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ



**మీడియా టుడే న్యూస్,కరీంనగర్ ,ఏప్రిల్ 08.**
నగర పాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి సర్కిల్ వద్ద మాజీ మంత్రి, దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఈరోజు ఆయన కాంస్య విగ్రహాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరిం చనున్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ,రాష్ట్రవ్యవసాయ శాఖామాత్యులుతుమ్మలఎ ాగేశ్వరరావు, రాష్ట్రఐటీ,ప రిశ్రమలు, వాణిజ్యం,శాసనసభా వ్యవహారాలశాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,పెద్దపల్లి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ(సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని తదితరులు హాజరు కానున్నారుఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాజకీయ పక్షాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ముద్దసాని దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు,సన్నిహితులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఏప్రిల్ 08**
మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్‌మేడ్చల్ - మల్కాజిగిరి ప్రతినిధి: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బుధవారం (08-04-2026) జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ గారు మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించిన హాజరు పట్టికలు, మందుల నిల్వ రిజిస్టర్లు మరియు రోగుల చికిత్స రికార్డులను అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకూడదని అధికారులను ఆదేశించారు.

**బాలింతలతో ముఖాముఖి**

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలింతలతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వారికి అందుతున్న పౌష్టికాహారం, వైద్య సేవలు మరియు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై ఆరా తీశారు. శిశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నేపథ్యంలో, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని వైద్యులకు మరియు సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎన్నిక రేసులో సీనియర్ న్యాయవాది ఇసరం కరుణాకర్ పోటీ




**మిర్యాలగూడ, ఏప్రిల్ 8 (మీడియా టుడే):**
మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది ఇసరం కరుణాకర్ పోటీ చేస్తున్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ న్యాయవాదుల అమూల్యమైన డిమాండ్ల కోసం తన వంతుగా నెరవేరే విధంగా కృషి చేస్తానని, న్యాయవాదులందరూ నా మీద నమ్మకం ఉంచి, మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరుకుంటున్నాను అన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం చేద్దాం

### కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 08**
వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రేపు అనగా గురువారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి 18వ వార్డులోని పాత మున్సిపాలిటీ కార్యాలయం బస్తీ దవాఖానా వద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేద్దామని 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైద్య శిబిరంలో బీపీ,షుగర్,జ్వరం వంటి సామాన్య రోగాలకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి 18వ వార్డులోని ప్రజలు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు

### రైతు క్షేమమే ప్రభుత్వం ధ్యేయం



**మీడియా టుడే మధిర:**
రైతును రాజుగా చూడాలననే లక్ష్యంతో ప్రభుత్వం అనేక రకాల తోడ్పాటును అందిస్తుందని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు స్పష్టం చేశారు.ఎర్రుపాలెం మండలం లోని భీమవరం, మామునూరు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా సర్పంచులతో కలిసి బుధవారం ప్రారంభించారు. బండారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు న్యాయం చేయాలని సదుద్దేశంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దళారులచేతిలో మోసపోవద్దని హితవు పలికారు. రైతును రాజునుచేయాలని లక్ష్యంతో వారికి మేలుకారంగా ఉండేందుకు ఎలాంటి ఆర్థిక నష్టాలకు తావివ్వకుండా ఈ మేలు కరమైన పని చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషి ఎనలేని దన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అనమోలు వెంకటకృష్ణారావు, సర్పంచులు షేక్ పెదబాబు, భీమవరం సర్పంచి, మామునూరు సర్పంచ్ నాగిరెడ్డి, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దార్ రాంప్రసాద్ ను మర్యాదపూర్వకంగాకలిసన్మానించినన సర్పంచులు

**నేలకొండపల్లి ఏప్రిల్8 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల తాసిల్దార్ వి రాంప్రసాద్ నుమండల సర్పంచులు బుధవారం మర్యాదపూర్వకంగాకలిశారు. గత కొద్దిరోజుల క్రితం ఖమ్మం రూరల్ మండలం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చిన తహసిల్దార్ రాంప్రసాద్ ను సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూగ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన సలహాలు,సూచనలు అందించి సహకరిం చాలని కోరారు. తహసిల్దార్ నుకలిసినవారిలో సర్పంచులు అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు, రాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ బోయినవేణ రాయపూడి రామారావు, పైనంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కుక్కల నరేష్, రామచంద్రాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ దుడ్డేల పవన్ కుమార్, సుర్దేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త గరిడేపల్లి రామారావు. తదితరులు ఉన్నారు.

# సురక్షిత మాతృత్వమే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది

**ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సి.కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం**

**గర్భిణీలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు**

**ఆడపిల్లల విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 08, మీడియా టుడే**
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య, ఆరోగ్య ఒ కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ప్రభుత్వ సి.కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలో సురక్షిత మాతృత్వ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా హాజరై గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, తల్లి--శిశు సంక్షేమంపై పలు ముఖ్య సూచనలు చేశారు.

**మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందాలి**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది మానవతా దృక్పథంతో సేవలు అందిస్తే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు. తల్లి సమాజానికి మూలస్తంభమని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా పెరుగుతాడని చెప్పారు.గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో పోషకాహారం, సమయానుకూల వైద్య పరీక్షలు, టీకాలు, వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలు, పరీక్షలు, ప్రసూతి సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

**ఆడ--మగ తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలి**
ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి కుటుంబం ఆడ, మగ అనే తేడా లేకుండా పిల్లలను సమానంగా చూసుకోవాలని అన్నారు. కుటుంబంలో తల్లికి, వృద్ధ తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే పిల్లలపై చర్యలు తీసుకునేలా, అలాగే వారి ఆదాయంలో 15 శాతం తల్లిదండ్రులకు అందే విధంగా చట్టబద్ధ చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ, వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదరాభిమానాలతో చూసుకోవాలని పిలుపునిచ్చారు.చిన్న వయస్సులో వివాహాలు తల్లి--శిశు ఆరోగ్యానికి ముప్పుజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఆడపిల్లలకు విద్య, అభివృద్ధి అవకాశాలు కల్పించకుండా చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల వారి శారీరక, మానసిక పరిపక్వత దెబ్బతిని, అది తల్లి-శిశు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.సమాజంలో ఇంకా కొనసాగుతున్న లింగ వివక్ష, భ్రూణహత్యల వంటి సామాజిక దుష్ప్రవర్తనలను అరికట్టేందుకు గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆడబిడ్డ పుట్టడానికి తండ్రే కారణమనే శాస్త్రీయ అవగాహన ప్రజల్లో పెంపొందించాలని సూచించారు.

**23 నుంచి 25 ఏళ్ల మధ్య మాతృత్వం ఉత్తమం**
మాతృత్వానికి 23 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు అనుకూలమని, ఈ వయస్సులో గర్భధారణ తల్లి--శిశు ఆరోగ్యానికి ఉత్తమమని కలెక్టర్ వివరించారు. గర్భిణీలు ఒత్తిడిలేకుండా, సమతుల్య ఆహారం తీసుకుంటూ, సరైన విశ్రాంతితో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారుఅలాగే గర్భధారణల మధ్య సరైన విరామం ఉండటం, తల్లికి మంచి పోషకాహారం అందడం, కుటుంబ సభ్యుల మద్దతు లభించడం సురక్షిత మాతృత్వానికి కీలకమని చెప్పారు.

**లింగ నిర్ధారణ చట్టవిరుద్ధం**
గర్భంలోనే శిశువు లింగాన్ని నిర్ధారించడం చట్టవిరుద్ధమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆడ శిశువులకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం, వారి పట్ల వివక్ష చూపకపోవడం సమాజ బాధ్యత అని అన్నారు.స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం – సమాజం – దేశం ఆరోగ్యంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్య అవగాహనతోనే సానుకూల మార్పుజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, వివిధ శాఖల సమన్వయంతో ఆరోగ్యంపై అవగాహన పెంచడం ద్వారా ప్రజల్లో సానుకూల దృక్పథం, ఆరోగ్యకరమైన అలవాట్లు ఏర్పడతాయని తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకుని, వైద్యుల సూచనల మేరకు అవసరమైన సేవలు పొందాలని కోరారు.తొమ్మిది సార్లు వైద్య పరీక్షలు – సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యతసి.కే.ఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా గర్భిణీ స్త్రీలకు గర్భధారణ కాలంలో తొమ్మిది సార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ, అవసరమైన టీకాలు, రక్తపరీక్షలు, ఆరోగ్య పరీక్షలు చేసి తగిన సేవలు అందిస్తున్నామని వివరించారు.

**ఓపీ, వార్డుల సందర్శన**
కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలిసి సి.కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలోని ఓపీ, వార్డులు సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీలతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై నేరుగా ఆరా తీశారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గణేష్, సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ హరిశ్చంద్ర రెడ్డి, జిల్లా అధికారులు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

**షార్ట్ పేపర్ వెర్షన్ (చిన్నగా పత్రిక కోసం)**
వరంగల్, ఏప్రిల్ 08: ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ ప్రభుత్వ సి.కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలో సురక్షిత మాతృత్వ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఆడ, మగ అనే తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలని పిలుపునిచ్చారు.కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చిన్న వయస్సులో వివాహాలు తల్లి--శిశు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. లింగ వివక్ష, భ్రూణహత్యలను అరికట్టేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి ఆసుపత్రిలోని ఓపీ, వార్డులను సందర్శించి గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.

# జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

### కీసర పోలీసులకు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఏప్రిల్ 08**
జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పై కీసర మండల డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు కోల బాలరాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు బుధవారం కీసర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తదితరులు మాట్లాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా ముస్లింలను రెచ్చగొడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులను, కార్యకర్తలను కొట్టి చంపాలని మల్లికార్జున ఖర్గే తీవ్ర పదజాలాలతో అనుచిత వ్యాఖ్యలు చేశారని వారు మండిపడ్డారు. ఇలాంటి రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన ఖర్గే కు రానున్న రోజుల్లో దేశ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ బోడ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రాగుల అశోక్ ముదిరాజ్, మెట్టు కృష్ణ యాదవ్, కొలుకూరి నాగేష్, తదతరులు పాల్గొన్నారు.



# ఖమ్మం రూరల్ కెజిబివి పాఠశాల ఆకస్మిక తనిఖీ

### రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : జిల్లాలో పర్యటిస్తున్న తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఖమ్మం రూరల్ కె జి బి వి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులతో విడివిడిగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, విద్యా స్థాయి, మరియు వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. పిల్లలకు బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తూ, వారి పరిజ్ఞానాన్ని కూడా పరిశీలించారు.తరగతి గదులు, వసతి గృహాన్ని సందర్శించిన కమిషన్ సభ్యులు, విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.'చిన్నారి' కార్యక్రమంపై ప్రశంసలు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా శక్తి కేంద్రాలు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అమలు చేస్తున్న 'చిన్నారి' కార్యక్రమంపై కమిషన్ సభ్యులు వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కళాశాలల్లోని బాలికలకు లైంగిక దుర్వినియోగాలపై అవగాహన కల్పించడం, రక్షణ చర్యలను తెలియజేయడం వంటి చర్యలను అభినందించారు.ఈ వినూత్న కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ కుమారి శ్రీజ, జిల్లా యంత్రాంగాన్ని కమిషన్ సభ్యులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు చందన, సరిత, జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామరావు , జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, జిల్లా బాలల సంరక్షణ అధికారి విష్ణు వందన, జిల్లా హబ్ కోఆర్డినేటర్ సమ్రీన్, రఘునాధపాలెం ఎం పి డి ఒ ఆషిక్ కుమార్, ఖమ్మం అర్బన్ సి డి పి ఒ వీరభద్రమ్మ, ఖమ్మం రూరల్ సి డి పి ఒ కమల ప్రియా, జి సి డి ఒ రూబీ తదితరులు పాల్గొన్నారు.తదుపరి కమిషన్ సభ్యులు ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్లో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలి**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్ - వైద్య ఆరోగ్యశాఖ సేవలపై సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 09**

గర్భిణులపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మాతా, శిశు మరణాలు, తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాలు సముదా యంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల మరణాలు జిల్లాలో జరగకూడదని స్పష్టం చేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్లు, ఆశ కార్యకర్తలు నిత్యం గర్భిణులతో మాట్లాడాలని వారి కుటుంబ ఆరోగ్య చరిత్ర ఇతర వివరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లోనే ఎక్కువ ప్రసవాలు అయ్యేలా వైద్యులు శ్రద్ధ పెట్టాలని, గర్భిణులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి రజిత, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్రబాబు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరిని అబ్బురపరుస్తున్న ఎంపీపీ ఎస్ స్కూల్ విద్యార్థినిలు

**ఉపాధ్యాయురాలు పెంబర్తి రజిత మేడంను పలువురు అభినందిస్తున్నారు.**



**మందమర్రి /మీడియా టుడే,ఏప్రిల్ 8 2026:**

మందమర్రి పట్టణం అంగడి బజార్ కే కే వన్ సిఎస్ పి రోడ్ లో ఎం పి పి ఎస్, కళ్యాణిఖని లో చదువుతున్న మహంకాళి రితిక, ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని 5 నిమిషాలలో జీర్ణ వ్యవస్థ తెలుగు నక్షత్రాలు 50 పద్యాలు అనరాళంగా చెబుతుంది. మరో విద్యార్థిని సూరం శ్రీ చరిత, తెలుగు సంవత్సరాలు తెలుగు చెబుతుంది, నెలలు తిథులు గుండె ఊపిరితిత్తులు మెదడు జీర్ణవ్యవస్థ గురించి అనరాళంగా వివరిస్తుంది. మరో విద్యార్థిని నిత్యశ్రీ ఐదో తరగతి చదువుతున్నది రాష్ట్రాలు రాజధానులు అలవోకగా చెబుతుంది. మరో విద్యార్థిని నిహారిక నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని తెలంగాణలోని జిల్లాలను అనరాళంగా చెబుతుందని ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు పెంబర్తి రజిత న్యూస్ టుడే తో తెలిపారు.

# డిస్టిక్ జడ్జిని కలిసిన నూతనంగా ఎన్నికైన కోదాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం



కోదాడ, ఏప్రిల్ 08 (మీడియా టుడే)–:

సూర్యాపేట పట్టణంలో జిల్లా కోర్టు నందు బుధవారం కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఆదేశానుసారం జిల్లా జడ్జి పి లక్ష్మీ శారదను నూతనంగా ఎన్నికైన కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కోదాడలో నూతన కోర్టు భవనం సముదాయ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసే విధంగా సహకరించాలని కోరారు. కోదాడ కోర్టులలో కావలసిన సిబ్బందిని నియమించాలని కోరారు. న్యాయవాదుల సమస్యలపై వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ జానీ పాషా, ట్రెజరర్ కోడూరూ వెంకటేశ్వరరావు, గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ షేక్ రంజాన్ భాష, బాదే దుర్గ, పోలూరి హేమలత, ఓరుగంటి ధనలక్ష్మి, ఎస్ కే నాగుల్ పాషా, పిడతల హనుమంతరావు, చెన్న పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కోదాడ, ఏప్రిల్ 08 (మీడియా టుడే)–:**



కోదాడ మండల పరిధిలో బుధవారం చిమిర్యాల పి ఎ సి ఎస్ పరిధిలోని నల్లబండగూడెం సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ను స్పెషల్ ఆఫీసర్ పద్మజ బుధవారం ప్రారంభించినారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరినారు. ఈ ఇట్టి కార్యక్రమంలో కోదాడ సర్పంచ్ల పోరం అధ్యక్షులు కొత్త గురవయ్య నల్లబండగూడెం సర్పంచ్ అలసకాని భవాని శరభశ్వరరావు దోరకుంట సర్పంచ్ పాలకి సురేష్ , మంగళ్ తండా సర్పంచ్ ధరావత్ బాబ్జి ,సీఈవో జొన్నలగడ్డ కృష్ణ మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ కొత్త రఘుపతి ఏ ఏ ఓ మహేష్ ,ఆఫీసు సిబ్బంది మరియు మాజీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ప్రాముఖ్యత మట్టి నమూనా సేకరించు విధానంపై అవగాహన



**మందమర్రి /మీడియా టుడే,ఏప్రిల్ 8 2026:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈరోజు మందమర్రి వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి వెంకటాపూర్ గ్రామ రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతపై వివరించి మట్టి నమూనా సేకరించు విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి రైతు తన పొలంలో మట్టిని ప్రతి మూడు పంటలకు ఒకసారి పరీక్ష చేసుకొని పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గి భూసారాన్ని కాపాడటమే కాకుండా నాణ్యమైన పంటలను, ఎక్కువ నికర ఆదాయాన్ని పొందవచ్చునని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఒక ఎకరా పొలంలో భూసార పరీక్షకై మట్టి నమూనా సేకరించినప్పుడు నేల అంతా ఒకే విధంగా ఉన్నప్పుడు ఐదు నుంచి ఆరు చోట్ల మట్టిని వేసే పంట కనుగుణంగా 6 నుంచి 9 ఇంచుల లోతులో "ఎ" ఆకారంలో మట్టిని సేకరించి అట్టి మట్టి నుండి చతుర్భుజి పద్ధతి ద్వారా అరకిలో వచ్చునట్లు చేసి అట్టి మట్టిని పరీక్షకై పంపించాలని తెలిపారు. భూసార పరీక్ష ఫలితాలను సాయిల్ హెల్త్ కార్డు రూపంలో అందించడం జరుగుతుందని, సేంద్రియ కార్బన్ శాతము, ఉదజని సూచిక, లవణ సాంద్రత లతో పాటు లభ్య నత్రజని, లభ్య బాస్వరం, లభ్య పొటాష్ వంటి ముఖ్య పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాల అందుబాటు కూడా సూచిస్తుందని తద్వారా పోషకాల అందుబాటు చేసుకోవాలనీ, సమస్యాత్మక భూముల యాజమాన్యం పై కూడా సాయిల్ హెల్త్ కార్డు సూచనలను అందించడం జరుగుతుందని అవగాహన కల్పించారు.మట్టి నమూనా సేకరించినప్పుడు పొలంలో తేమ లేకుండా చూసుకోవాలని, చెట్ల నీడలో, ఎరువుల కుప్పలు వేసిన చోట, పొలం గట్ల వద్ద అదేవిధంగా చేనులో పంట ఉన్నప్పుడు మట్టి నమూనా పరీక్ష కొరకు సేకరించరాదని సూచించారు. కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**అత్యవసర సమయంలో 112 కి కాల్ సమాచారం అందించండి**

**రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 08**

: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ లోని యువతకు, ప్రజలకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని పట్టణ పరిధిలో అర్ధరాత్రి సమయంలో రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనపడిన అత్యవసర సమయంలో డయల్ 112కు సమాచారం అందించాలని , కాలనీల్లో స్వీయారక్షణార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అలాగే రోడ్డు భద్రతను పాటిస్తూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు .సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.

# కూరగాయలు సాగు పెంచేందుకు ప్రత్యేక చర్యలు

**కలెక్టర్ గరిమ అగ్రవాల్ - రైతులకు విత్తనాల ప్యాకెట్లు పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ఏప్రిల్ 08**

: కూరగాయలు సాగు పెంచేందుకు రాష్ట్ర ఉద్యానవన శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూరగాయల సాగు కు ప్రోత్సాహం అందించేందుకు, కూరగాయల కొరత రాకుండా ఉండేందుకు రైతులకు ఉచితంగా విత్తనాల ప్యాకెట్లు పంపించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యానవన శాఖ నుంచి జిల్లాకు మొత్తం 1250 విత్తనాల ప్యాకెట్లు వచ్చాయని తెలిపారు. విత్తనాల ప్యాకెట్లు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపు నిచ్చారు. ఈ ప్యాకెట్ లో టమాట, బెండ, మిరప, తోట కూర, పాలకూర విత్తనాలు ఉంటాయని వెల్లడించారు. ఒక్కో ప్యాకెట్ 20 గుంటల భూమి విస్తీర్ణంనకు సరిపోతుందని కలెక్టర్ తెలిపారుకార్యక్రమంలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్, పీఏసీఎస్ కూరగాయల వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# మూడు చెక్కలపల్లిలో బోరు బావికి కొత్త మోటర్ ఏర్పాటు

**గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం మెరుగుదల**






**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 08,మీడియా టుడే.**

నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి, గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూడు చెక్కలపల్లి గ్రామంలో మరో కీలక సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామంలోని అంగోతు కోటియా ఇంటి సమీపంలో ఉన్న బోరు బావికి నూతన మోటర్ సెట్‌ను ఏర్పాటు చేశారు. దీంతో స్థానిక ప్రజలకు తాగునీరు మరియు గృహావసరాల కోసం నీటి సరఫరా మరింత సులభతరం కానుంది. ఇటీవలి కాలంలో గ్రామంలో ఎదురవుతున్న నీటి సమస్యలకు పరిష్కారంగా ఈ చర్య ఉపయుక్తంగా మారుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. కొత్త మోటర్ అమరికతో బోరు బావి ద్వారా నీటి అందుబాటు మెరుగుపడి, గ్రామ ప్రజలకు పెద్ద ఊరటనిచ్చినట్లైంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ మాట్లాడుతూ,"నీరు అమూల్యమైన సహజ వనరు. ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా బాధ్యతతో వినియోగించుకోవాలి. గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉంది" అని తెలిపారు. అలాగే గ్రామంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆమె స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా తీసుకుంటున్న చర్యలను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బానోతు మంగణ, సపావట్ యాకన్న, చందు, రవి, సంతోష్, గ్రామ కరోబార్ శ్యాంసుందర్, గ్రామపంచాయతీ సిబ్బంది యాకయ్య, కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా అవసరాల పరిష్కారంలో అందరూ కలిసి సహకరించాలని గ్రామ నాయకులు పిలుపునిచ్చారు.

# నిధులు మంజూరు చేయాలని వినతి





**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 8:**
రాయికల్ మండలం కిష్టంపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి... గౌడ సంఘం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజా గౌడ్, నాయకులు తిరుపతి గౌడ్, సంఘం సభ్యులు భూషణం గౌడ్, భూమా గౌడ్, శ్రీనివాస్, సురేష్ గౌడ్, బాలు, గంగారాం, శంకర్, గోపి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

**సీసీ డ్రైనేజీలకు నిధులు..**

మండలంలోని అల్లీపూర్ గ్రామ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి.... గ్రామంలో ఇటీవల ప్రారంభం అయిన వారసంత కోసం హైమాస్ లైట్ ను మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారి గౌతమీ వెంకటేష్, ఉపసర్పంచ్ గురులింగు వినయ్ కుమార్, వార్డు సభ్యులు జగిరి ప్రశాంత్, కల్లెడ గంగాధర్, ఎంబారి సాయికుమార్, అత్తినేని వనిత, మందుల రాధ, ఉరుమడ్ల సంధ్య శ్రీనివాస్, ఉరుమడ్ల దీపిక సంజీవ్, అట్కాపురం భవాని గంగశేఖర్ తదితరులున్నారు.

## ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం అమరావతిలో



ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుతో నేడు రాష్ట్ర సచివాలయంలో సమావేశమైంది. అమరావతి నిర్మాణ ప్రగతిని వారు ప్రశంసించారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాలు, ఐటీ-విద్యుత్ రంగ సంస్కరణల వల్ల భారీగా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి అమరావతి గ్రోత్ ఇంజిన్ గా మారుతుందని, మౌలిక సదుపాయాల అభివృద్ధితో వాణిజ్య కార్యకలా పాలకు అమరావతి కేంద్రంగా మారుతుందని ఆశిస్తున్నట్టు బృంద ప్రతినిధులు సీఎంతో చెప్పారు.

# సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత స్కీమ్

### కుటుంబాల సంక్షేమానాకి భరోసా - కె. నరసింహ ఐపిఎస్ జిల్లా యస్.పి

**సూర్యాపేట, ఏప్రిల్ 08 (మీడియా టుడే)-:**
సూర్యాపేట జిల్లా పోలీస్ నందు ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ ఇటీవల ఆకాలంగా మృతి చెందినారు. మృతి చెందిన ఏఎస్ఐ సత్యనారాయణ కుటుంబానికి పోలీసు భద్రత స్కీం యొక్క నగదు చెక్కు ను జిల్లా యస్.పి నరసింహ ఐపిఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు అతని కుటుంబ సభ్యులకు అందజేసినారు. పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది అన్నారు. సత్యనారాయణ కుటుంభం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని యస్.పి తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.



## ఊటూరులో వైభవంగా దేవతా మూర్తుల ప్రతిష్ఠాపన ఉత్సవాలు



**మీడియా టుడే న్యూస్,మానకొండూర్ ఏప్రిల్ 8.**
కరీంనగర్ జిల్లా మనకొండూర్ మండలం ఊటూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ భూలక్ష్మీ సమేత శీతలాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి రంగం సిద్ధమైంది. ఈ నెల 29 నుంచి మే 3 వరకు ఈ వేడుకలు కనులపండువగా సాగనున్నాయి. బ్రహ్మశ్రీ దుద్దిళ్ల మనోహర అవధాని శర్మ పర్యవేక్షణలో గణపతి పూజ,యాగశాల ప్రవేశం, యంత్ర ప్రతిష్ఠ, కుంభాభిషేకం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మే 3న పోచమ్మ బోనాలు, సాయంత్రం కథ చెప్పడం,ఊరు బంధనం మరుసటి రోజు ఆడబిడ్డలకు ఒడి బియ్యంతో పోయడం తో బొడ్రాయి పండుగ జరగనున్నాయి.కాగా, ఈ ఉత్సవాలను కొందరు సోషల్ మీడియా వేదికగా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు, వేద పండితుల సూచనల మేరకే పంచాయతీ పాలకవర్గం , ఉత్సవ కమిటీ మరియు గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా తీసుకున్న తీర్మానం మేరకే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వారు స్పష్టం చేశారు. బాహ్య శక్తుల ప్రచారాన్ని నమ్మవద్దని, గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు ఉత్సవ కమిటీ గ్రామ ప్రజలు కోరారు.

# జై సి రెడ్డి చికెన్ షాప్ ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 8**
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామం లో సామ్రాట్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జై సి రెడ్డి చికెన్ షాప్ ను రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపుగా అడుగులు వేసి అభివృద్ధి చెందేందుకు వ్యాపారం చక్కని ఎంపిక అన్నారు.నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారాన్ని వినియోగదారులకు అందించి మంచి పేరును గడించాలన్నారు.పరిశుభ్రత, నాణ్యత, సమయపాలన అనే మూడు ముఖ్య అంశాలను పాటిస్తే వ్యాపారం నిరంతర అభివృద్ధి చెందుతుందని అన్నారు.వినియోగదారుల విశ్వాసం




సంపాదించడం ప్రతి వ్యాపారికి అత్యంత ముఖ్యమని చెప్పారు.ఇలాంటి చిన్న వ్యాపారాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు స్వామి గౌడ్, నరేందర్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, శ్యామ్ యాదవ్, శేఖర్, ప్రకాశ్ నాయక్, దుర్గా రామ్, శ్రీశైలం,బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


## ఆలూరులో పెద్దమ్మ తల్లి బోనాలు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 8:**
రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనంతో గ్రామ విధుల గుండా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కో అప్షన్ పదవులకు 19 దరఖాస్తులు

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 8:**




రాయికల్ పురపాలక సంఘం కో ఆప్షన్ పదవులకు 19దరఖాస్తులు వచ్చాయని కమిషనర్ కీర్తి నాగరాజు తెలిపారు. ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయగా....చివరి రోజు బుధవారం సాయంత్రం 5గంటల వరకు మొత్తం 19 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో జనరల్ కు నలుగురు పురుషులు, నలుగురు మహిళలు, మైనారిటీ కేటాగిరి లో ఆరుగురు పురుషులు, ఐదుగురు మహిళలు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. తదుపరి జరిగే కౌన్సిల్ సమావేశంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఉంటుందని కమిషనర్ తెలిపారు.

# క్షయ నివారణకు కృషి చేయాలి

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 8:**
క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం వడ్డే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాట్లవాయి గ్రామంలో డిజిటల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ తో బుధవారం క్షయ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఎక్స్ రే మిషన్ సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎక్స్ రే తీసి క్షయ నిర్ధారణ చేస్తున్నట్లు తెలిపారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తేమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సుమారు 46మందికి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారాయణ, మండల వైద్యాధికారి సతీష్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు మాంకిడి శ్రీనివాస్, ఇల్లేందుల శ్రీనివాస్, ఎంఎల్ఎచ్పి పద్మావతి, ఆరోగ్య కార్యకర్తలు భూమయ్య, లక్ష్మినారాయణ, రేడియోగ్రాఫెర్స్ వికాస్, ఏఎన్ఎం లలిత తదితరులు పాల్గొన్నారు.



## పైలట్ శిక్షణ విద్యార్థినిపై పలుమార్లు అత్యాచారం!

**హైదరాబాద్ , ఏప్రిల్ 08 :**



హైదరాబాద్ బేగంపేట లోని 'ఏవికన్స్ పైలెట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్'లో పైలెట్ కోర్సు అభ్యసిస్తున్న ఒక యువతిపై అదే సంస్థలో ఇన్‌స్ట్రక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నసిముద్దీన్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. జనవరి 2025 నుంచి శిక్షణ ఇస్తాననే సాకుతో ఆమెపై పలుమార్లు అత్యాచారం చేయడమే కాకుండా, ఆ దృశ్యాలను ఫోటోలు, వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్‌కు దిగాడు. బాధితురాలు ధైర్యం చేసి బేగంపేట పోలీసులను ఆశ్రయించడంతో ఈ అరాచకం బయటపడింది. కేరళ రాష్ట్రానికి చెందిన నసిముద్దీన్‌కు దమ్మాయిగూడకు చెందిన మరో ఇన్‌స్ట్రక్టర్ సల్మాన్ కూడా సహకరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే స్పందించి ప్రధాన నిందితుడు నసిముద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నా రు. ఒకే సంస్థలో పనిచేస్తూ విద్యార్థినికి అండగా ఉండవలసిన వీరు క్రూరంగా వ్యవహరించి ఆమె జీవితంతో ఆడుకున్నారు.

## మీడియా టుడే దినపత్రిక సూర్యాపేట జిల్లా స్టాపర్ గా అమరగాని కృష్ణ



**కోదాడ ఏప్రిల్ 08 (మీడియా టుడే)-:**
సూర్యాపేట జిల్లా స్టాపర్ గా మీడియా టుడే దినపత్రిక లో బాధ్యతలు స్వీకరించిన అమరుగాని కృష్ణ మీడియా టుడే దినపత్రిక సీఈవో కె కోటేశ్వరరావు బాధ్యతలు అప్పగించారు. కృష్ణకి పలు జర్నలిస్టు సంఘాలు అభినందలు తెలిపారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103